

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఒక నిరుపేద బాలిక మరణిస్తే... ఆ బాలిక కుటుంబానికి రూ.8 లక్షల పరిహారం ఇమ్మని హెచ్ ఆర్ సి చెబితే... ఇవ్వడం కుదరదు అంటూ హైకోర్టుకు వెళ్లడం... ఇదేనా మీ సంక్షేమ ప్రభుత్వం? కనీస మానవత్వం కూడా లేదా? కోర్టుకు రాకుండా ఉండాల్సిందని హైకోర్టు ప్రశించిందంటే ఎంత సిగ్గుచేటు!

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

## ఆంధ్రప్రదేశ్ కు అమరావతే రాజధాని

తాడికొండ నియోజకవర్గ సభలో చంద్రబాబు స్పష్టం



**మూడు ముక్కలాట నిలవదు**

**రాజధాని కోసం చేస్తున్న ధర్మపోరాటమే గెలుస్తుంది**

**జగన్ .. నాకు వయసు ఒక నంబరే**

**వైసీపీ ని బంగాళాఖాతంలో కలిపేయాలి**

**సత్తెనపల్లి నుంచి మేడికొండూరు వరకు భారీ రోడ్ షో**

ఆంధ్రప్రదేశ్ కు అమరావతే రాజధానిగా నిలుస్తుంది అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ఆడుతున్నమూడు ముక్కలాట అనేది నిలబడదు. అమరావతి కోసం ప్రజలు చేసే చేసే ధర్మ పోరాటం న్యాయం గెలుస్తుంది అని చెప్పారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గురువారం రాత్రి తాడికొండ నియోజకవర్గం లోని మేడికొండూరు మండలం గుండ్లపాలెం లో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. అంతకుముందు సత్తెనపల్లి నుంచి మేడికొండూరు వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోకు జనస్పందన వెల్లువెత్తింది. దీంతో గుంటూరు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్ళే వాహనాలను సైతం నరసరావుపేట మీదుగా మళ్లించాల్సి వచ్చింది. రోడ్ షో జరిగే మార్గంతా జనసంద్రంగా మారింది. పలు చోట్ల చంద్రబాబుకు మహిళలు మంగళహారతులు ఇచ్చారు. మరికొన్ని గ్రామాలలో భారీ గజమాలలతో స్వాగతం పలికారు. దారిపొడవునా చంద్రబాబు పై పూలవర్షం కురిపించారు. అనంతరం జరిగిన సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ సంపద సృష్టితో ప్రజలకు మేలు జరుగుతుంది. రాజకీయ నేతలు తెలివితో సంపద సృష్టి కోసం పనిచేయాలి. సంపదను దోచుకునే వారు కాదు. సంపద సృష్టించే వారు నాయకులుగా ఉండాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధి చేసిన నేను, దానికి ధీటుగా VIలో



## కుప్పం లక్ష్యం 'లక్ష'

**మెజారిటీ పై దృష్టి సారించిన టిడిపి అధినాయకత్వం**

**ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ చైర్మన్ గా సమన్వయ కమిటీ ఏర్పాటు**

**నియోజకవర్గ ఇంచార్జ్ గా డాక్టర్ పి ఎస్ మునిరత్నం**

**కన్వీనర్ గా ఆర్ చంద్రశేఖర్**

**కార్యాచరణ విడుదల చేసిన అచ్చెన్నాయుడు**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం అసెంబ్లీ నియోజకవర్గంపై అధికార పార్టీ పలికే డాంబికాలకు చెక్ పెట్టే విధంగా టిడిపి ప్రణాళిక సిద్ధం చేసింది. వై నాట్ కుప్పం అని అధికార పార్టీ నాయకులు చేస్తున్న నినాదానికి దీటుగా వైనాట్ పులివెందుల అంటూ టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికలలో దీటుగా జవాబు ఇచ్చింది. తాజాగా కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ తీసుకురావాలని టిడిపి శ్రేణులు 2లో



## టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు స్వర్ణయుగం

బీసీ ప్రతినిధుల ముఖాముఖీలో నారా లోకేష్ వెల్లడి




టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిలకు స్వర్ణయుగం తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం మంత్రాలయం లో బీసీ సామాజికవర్గం ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రాలయం బీసీ ప్రతినిధులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. బీసీ ల భద్రత కోసం టిడిపి అధికారంలోకి రాగానే IIIలో

## సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం

బీసీల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు పిలుపు

**పేదల కలల్ని నిజం చేయటమే నా ధ్యేయం**

**బీసీలు లేకపోతే టిడిపి లేదు**

**సిఎం భజనకే పరిమితం అయిన ఫెడరేషన్ లు**

**బిసిల్లోని 140 కమిటీలకు రాజకీయ, ఆర్థిక ప్రాధాన్యత**

**వైసీపీని, జగన్ ని ఇంటింటికి తిరిగి ఉతికి ఆరేయాలి**



వెనుకబడిన తరగతుల వారు ఎవరూ అధైర్యపడవద్దు. తెలుగుదేశంపార్టీ మీకు ఎప్పుడూ అండగా ఉంటుంది. సమిష్టిగా పనిచేసి మనరాష్ట్రాన్ని నంబర్-1గా నిలుపుదాం. పేదల్ని ధనికుల్ని చేయాలన్న నా ఆలోచనలో నా మొదటి ప్రాధాన్యత వెనుకబడినవర్గాలకే అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా సత్తెనపల్లిలో గురువారం నిర్వహించిన బడుగు బలహీన వర్గాల ఆత్మీయ సమావేశంలో చంద్రబాబు ప్రసం గించారు. పలువురు బీసీ సంఘాల నాయకులు సమావేశంలో వారి సమస్యలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. బీసీ ల సమస్యలపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. పేదల్ని ధనికుల్నిచేయాలన్న నా ఆలోచన నిజం చేస్తాను. దానికోసమే IIలో

చైతన్యరథం

# మంత్రాలయం నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం



అరాచకపాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 82వరోజు మంత్రాలయం అసెంబ్లీ నియోకజకవర్గంలో హోరెత్తింది. మాధవరం శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా జనం నీరాజనాలు పట్టారు. మాధవరం గ్రామస్తులు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాధవరం సమీపాన పాదయాత్ర చేస్తుండగా తారసపడిన వలసకూలీలను యువనేత లోకేష్ కలిశారు. వలసకూలీల కష్టం చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని యువనేత నారా లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులకు నీరిచ్చి వలసలను నివారిస్తామని భరోసా ఇచ్చారు. పాదయాత్ర దారిలో మహిళా రైతు సిద్ధా లింగమ్మ యువనేత లోకేష్ ను కలిసి టమోటా పంటను చూపి గోడు వెళ్లబోసుకుంది. మాకు 3ఎకరాల పొలం ఉంటే ఎకరాలో టమోటా, రెండెకరాల్లో చెరకు



వేశాను. ఎకరా టమోటా పంటకు రూ.70వేలు ఖర్చయితే 10వేలు రాబడి వచ్చింది. కిలో 6రూపాయలు పలుకుతోంది. కూలీ ఖర్చులు కూడా రాకపోవడంతో పంటను చేలోనే వదిలివేశానని ఆవేదన వ్యక్తంచేసింది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా



రైతులను ఆదుకుంటామని తెలిపారు. అనంతరం రాయచూర్ సర్కిల్, చెట్నిహళ్లి మీదుగా పాదయాత్ర మంత్రాలయం చేరుకుంది. మంత్రాలయంలో యువనేతకు అపూర్వస్వాగతం లభించింది. మంత్రాలయం ఎబోడ్ హోటల్ వద్ద బిసిలతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం పాదయాత్ర కొనసాగించిన యువనేత మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రాలయం శివార్లలో విడిది కేంద్రానికి చేరుకుంది.

యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:

వికలాంగుడినని చూడకుండా ఉద్యోగం నుంచి తీసేశారు

-యలకటి శ్రీరాములు, పెద్దబొంపల్లి

మా నాన్న వెలుగు ఆఫీసులో వివోఏ గా చేసేవారు. ఆయనకు వయోభారం కారణంగా మా కుటుంబ పరిస్థితి చూసి గతంలో నాకు ఉద్యోగం ఇచ్చారు.



2019లో చేరిన నన్ను 2021లో నన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. నాతో పాటు మరో 12 మందిని కూడా తొలగించారు. రాజకీయ ఒత్తిడి కారణంగానే మమ్మల్ని తొలగించారు. నెలకు రూ.8,000 వచ్చేవి. ఇంటి ఖర్చులకు సరిపోయేది. వికలాంగుడిని అన్న కనికరం



కూడా లేకుండా తీసేశారు. ప్రస్తుతం పొలం పనులు చేసుకుంటున్నా.

బిసి మహిళ తరపున మాట్లాడానని కేసుపెట్టారు

-మెలిగిరి కుడుగూరప్ప, ఉరుకుంద గ్రామం.

మా గ్రామంలోని ఈరన్నస్వామి దేవాలయం వద్ద ఓ జీసీ



మహిళ కొబ్బరికాయలు అమ్ముకుని జీవనం సాగిస్తుంది. కానీ ఆమె అంగడికి కొబ్బరికాయలు వేయొద్దని కొబ్బరికాయల కాంట్రాక్టరును ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి బెదిరించి, ఒత్తిడి తెచ్చారు. జీసీ మహిళ జీవనోపాధి ఎందుకు దెబ్బతీస్తున్నారు. కొబ్బరికాయలు ఆమె అంగడికి కూడా వేయండని అడిగినందుకు నాపై కేసులు పెట్టారు. మూడేళ్లుగా ఇంకా కేసులో కోర్టుకు తిరుగుతున్నాం. కేసులో రాజీపడొద్దని ఆ కాంట్రాక్టరపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఒత్తిడి తెస్తున్నారు.

కరెంటు రెట్టింపు అయింది!

-బి.ఈరేషా, మాలపల్లి, మంత్రాలయం మండలం

నాకు చిన్న అంగడి ఉంది. 2019కి ముందు రెండు నెలలకు కలిపి అంగడికి రూ.500, ఇంటికి రూ.150 %--% రూ.200 కు మించి విద్యుత్ బిల్లు వచ్చేది కాదు. కానీ ఇప్పుడు ఒక్క అంగడికే రూ.1200 వస్తోంది. ఇంటికి వెయ్యి రూపాయలు వస్తోంది. మళ్లీ విద్యుత్ బిల్లులు పెరుగుతాయని అంటున్నారు. ఇలా అయితే సామాన్యులం ఎలా బతకాలి? పనిచేసుకునేవాళ్లకు పని లేదు..వ్యాపారం కూడా గతంలో మాదిరి లేవు.







# సమిష్టి కృషితో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుదాం





(మొదటి పేజి తరువాయి)

'పి-4' విధానం తీసుకొచ్చాను. 'పి-4' లోని నాలుగు 'పీ' లు ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, ప్రజలు. వీరి పార్టనర్ షిప్ తోనే పేదరికనిర్మూలన సాధ్యం. ప్రతివ్యక్తిని కోటీశ్వరుడిని చేయాలన్నది నాకల. తాముకూడా అందరితో సమానంగా పైకిరావాలని పేదలు కలలు కంటారు. ఆ కలలు నిజంకాకూడదా? అని చంద్రబాబు ప్రశ్నించారు. తెలుగుదేశంపార్టీ పెట్టక ముందు, పెట్టాక బీసీల పరిస్థితి ఏమిటో మీరే ఒకసారి మనస్ఫూర్తిగా బేరీజు వేసుకోవాలి. బీసీలను రాజకీయంగా వృద్ధిలోకి తీసుకొచ్చింది ఎన్టీఆర్. బీసీలకు 24శాతం రిజర్వేషన్లు ఇచ్చి, వారిని రాజకీయంగా ప్రోత్సహించారని చెప్పారు. తెలుగుదేశంపార్టీకి బడుగు, బలహీన వర్గాలే వెన్నెముక అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎంతమంది వచ్చి ఎన్నిమాయమాటలుచెప్పి, కుప్పిగంతులు వేసి నా చివరకు బీసీల్ని ఆదుకునేది, వారికి అండగా ఉండేది తెలుగుదేశమే అని స్పష్టం చేశారు. కింజరాపు ఎర్రన్నాయుడి నుంచి దేవేందర్ గౌడ్, కే.ఈ.కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, రామ్మోహన్ నాయుడు, కొల్లు రవీంద్ర లాంటి వందలకొద్దీ నాయకుల్ని తయారుచేసింది తెలుగుదేశంపార్టీనే అని చెప్పారు. సబ్ ప్లాన్ తీసుకొచ్చి వెనుకబడిన వర్గాలకు రూ.36వేలకోట్లు ఖర్చుపెట్టింది తెలుగుదేశం పార్టీ. సబ్ ప్లాన్ కాకుండా, కులవృత్తులు, చేతివృత్తులకు అండగా నిలవడానికి ఆదరణ పథకం తీసుకొచ్చాము. ఆధునికమైన పనిముట్లు, యంత్రాలు అందించామన్నారు. వెనుకబడిన వర్గాలు లేకపోతే తెలుగుదేశంపార్టీ లేదు. జనాభాలో 50శాతం కంటే ఎక్కువ ఉన్న బీసీలకోసం తెలుగుదేశం అనునిత్యం పనిచేస్తుంది. కొల్లురవీంద్రను టీడీపీ బీసీసెల్ అధ్యక్షుడిగా నియమించాం. కులాలవారీగా సాధికారకమిటీలు వేశామన్నారు. వైసీపీ వేసిన కార్పొరేషన్లు ఎవరికోసమో, ఎందుకు పనికొస్తాయో చెప్పాలని సవాల్ చేస్తున్నా. 5ఏళ్లల్లో ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి తానువేసిన ఫెడరేషన్లతో ఎంతమంది బీసీల తలసరి ఆదాయంపెంచాడో చెప్పాలని సవాల్ చేస్తున్నా. తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు ఇవ్వడానికి తీసుకొచ్చిన పనిముట్లు, పరికరాలు, యంత్రాలను తుప్పుపట్టేలా చేసిన పార్టీ వైసీపీ. వైసీపీ ప్రభుత్వం వేసిన ఫెడరేషన్లు ముఖ్యమంత్రి భజనకే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆస్తులన్నీ దోచుకొని తానొక్కడే లక్షలకోట్లు సంపాదించుకోవాలన్నదే జగన్ ఫిలాసఫీ. ఆయన వేసే ఎంగిలిమెతుకులకోసం ప్రజలు ప్రతిరోజు ఎదురు చూడాలి. ఇదెక్కడి న్యాయం? 2004లో జగన్ ఆస్తిఎంత? 2023లో ఆయన ఆస్తి ఎంత? రూ.43వేలకోట్లు దోచుకుంటే సీబీఐ, ఈడీలు ఛార్జ్ షీట్లు వేశాయి. అంతచేసి కనీసం ఇప్పటికీ మారలేదు. పేదవాళ్ల అవకాశాలు, వారిసంపద దోచుకునే వ్యక్తి జగన్ అని చంద్రబాబు విమర్శించారు. బీసీల్లో చాలామంది నిర్మాణరంగంపై ఆధారపడి బతుకుతున్నారు. జగన్ కొత్త ఇసుక పాలసీ వల్ల 50లక్షల కుటుంబాలు రోడ్డునపడ్డాయి. సమాధానం చెప్పే ధైర్యం ఈ ముఖ్యమంత్రికి ఉందా? దేవుడిచ్చిన సహజవనరుల్నికూడా దోచేస్తున్న వ్యక్తి జగన్. 5ఏళ్లలో భూదోపిడీ, ఇసుకదోపిడీ, మద్యంపైదోపిడీ. అవిచాలవన్నట్లు ప్రజల ఆస్తులు రాయించుకునే స్థితికి వచ్చాడు. తుపాకీ చూపి బెదిరించి ఆస్తులుకొట్టేస్తున్నారని ఆరోపించారు. రూ.510కోట్లతో దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచాడు. ఆయన పాలనలో బీసీల ఆస్తులు, ఆదాయం పెరిగిందా? రూ.5లక్షలకోట్ల భారాన్ని బాదుడేబాదుడు అంటూ ప్రజలపై వేశాడు. రూ.10లక్షలకోట్లఅప్పులు రాష్ట్రంపై వేశాడు. అమ్మఒడి, వసతిదీవెన, విద్యాదీవెన కంటే మెరుగ్గా నాన్నబుడ్డి అమలు చేస్తున్నాడని విమర్శించారు. మీ పిల్లల్ని చదువులకోసం ఉద్యోగాలకోసం విదేశాలకుపంపించిన ఘనత తెలుగుదేశానిదే. సత్యనాదెళ్ల తండ్రి యుగంధర్ నావద్ద పనిచేశాడు. మీ పిల్లలు సత్యనాదెళ్లలా మారాలి అని అంటే సరిపోదు. చేతల్లో చూపించాలి. తెలుగువాడికి నేను ఇచ్చిన ఆయుధం ఐటీ. ఆ ఐటీరంగాన్ని నమ్ముకునే సత్యనాదెళ్ల మైక్రోసాఫ్ట్ సీఈవో అయ్యాడని చెప్పారు. ఎవరు ఔనన్నా, కాదన్నా సైబరాబాద్ నిర్మించి, హైదరాబాద్ ను ప్రపంచపటంలో నిలిపింది తెలుగుదేశంపార్టీనే. దానికంటే మంచి విజన్ తో ఇక్కడి వనరుల్ని ఉపయోగించుకొని అభివృద్ధి చేయాలని చూశాను. అమరావతి, పోలవరంతో పాటు ప్రపంచమంతా తిరిగి పరిశ్రమలు తీసుకొచ్చాను. కానీ మీరు కసాయివాడిని నమ్మి, రాష్ట్రాన్ని దుర్మార్గుడికి అప్పగించారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ 1 గా ఉంటే, ఏపీ ఆఖరిస్థానంలోఉంది అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. 54 సాధికారకమిటీలు, 144కులాలు, కులసంఘాలు, కులసంఘాల నేతలు అందరూ ఆలోచించాలి. ఎక్కడికి వెళ్లినా ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూనే, నాఆలోచనల్ని అందరితో పంచుకోండి. మీ ఆలోచనలు నాతో పంచుకోండి. రాష్ట్రానికి, ప్రజలకు సంపదసృష్టించి, అభివృద్ధి చేయడమే నాకు తృప్తినిస్తుంది. జగన్మోహన్ రెడ్డి మిమ్మల్ని దోచుకొని ధనవంతుడు కావాలి అనుకుంటున్నాడు. మిమ్మల్ని ధనవంతుల్ని చేయాలని నేను అనుకుంటున్నాను. ప్రజలు బాగుండాలనే తపన నాయకుడికి ఉంటేనే మీరు బాగుపడతారు. బీసీల్లోని 140 కమిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా ప్రాధాన్యత





ఇచ్చేబాధ్యత నాది అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెరువుల్లో బట్టలుఉతుక్కునేలా చేయడమేగాక, ప్రత్యేకంగా దోబీఘాట్ లు ఏర్పాటు చేసింది తెలుగుదేశంపార్టీ. మంచి ఆధునికమైన లాండ్రీలు ఇచ్చి, ఉచిత విద్యుత్ అం దించాము. రజకుల చెరువుల్ని ఆక్రమించిన వారిని వదిలిపెట్టను. వాటిని తిరిగి వారికే అప్పగిస్తాం. బట్టల మురికి ఎలాగైతే తొలగిస్తారో, వైసీపీని, జగన్ ని ఇంటింటికీ తిరిగి ఉతికి ఆరేయండి. ఆడబిడ్డలపై దాడులు, అత్యాచారాలు జరక్కుండా కఠినంగా వ్యవహరిస్తాను అని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం 36,90,412 మందికి బీసీ విద్యార్థులకు, రూ.5,842కోట్ల స్కాల ర్ షిప్పులు ఇచ్చింది. 2,816 మంది యువతకు సివిల్ కోచింగ్ కోసం రూ.33 కోట్ల ఆర్థికసాయం చేశాము. ఆదరణ పథకంకింద 4,02,500 మందికి రూ.964కోట్లు ఖర్చుపెట్టాము. విదేశీవిద్యకింద 1975మందికి రూ.195కోట్లు అందించాము. 4,24,432 మందికి రూ.2,074కోట్ల స్వయంఉపాధి రుణాలు అందించాము. 1,11,142 మందికి పెళ్లికానుక పథకం కింద రూ.39కోట్లు, స్కిల్ డెవలప్ మెంట్ కింద 31 వేలమంది యువతీ,యువకులకు రూ.45కోట్లు, విదేశీవిద్య పథకం కింద 470 మందికి రూ.47కోట్లు అందించాము. సివిల్ కోచింగ్ కింద 1443మందికి రూ.12కోట్లు, 8,30,000 మందికి రూ.2,068కోట్ల స్కాలర్ షిప్పులు అందించాము. ఇదీ తెలుగుదేశంప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు అందించిన ఆర్థికసాయం అని చంద్రబాబు వివరించారు. మీరు ఈ సమావేశంలో చెప్పినవాటిని నేను రికార్డ్ చేసుకున్నాను. మీరు ఇప్పుడు చెప్పిన వాటినే సాధికారకమిటీల్లో చర్చించండి. సాధికారకమిటీలు ఇచ్చిన రికమండేషన్లు అమలుచేసే బాధ్యత తెలుగుదేశానిది. జనాభాదామాషా ప్రకారం వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా న్యాయంచేసే బాధ్యత తీసుకుంటాను అని వెల్లడించారు.మీ ఎమ్మెల్యే ఆంబోతు అడ్డదిడ్డంగా మాట్లాడతాడు. ఒక బీసీ యువకుడుచనిపోతే అతనికి ప్రభుత్వమిచ్చిన రూ.5 లక్షల పరిహారంలో రూ.2.50లక్షలు అడగడం శవాల పై మరమరాలు ఏరుకోవడం కాదా? మట్టిపనులుచేసుకునే వ్యక్తిని లంచం అడుగుతా రా? అతని కూతుర్ని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తాం. ఆకుటుంబానికి ఇప్పుడు పార్టీ తరుపున రూ.2లక్షలు ఆర్థికసాయం చేశామని చంద్రబాబు చెప్పారు.

# టిడిపి అధికారంలోకి రాగానే బీసీలకు స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత బీసీ కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తాం. ఫోన్లో ఒక్క బటన్ నొక్కగానే ప్రభుత్వమే మీ ఇంటికి శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేసే విధానం తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉప కులాలకు నిధులు కేటాయిస్తాం. సబ్సిడీ రుణాలు అందిస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకం తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. జగన్ కాన్వాయ్ కి అడ్డం పడుకొని నిరసన తెలిపిన రైతుల్ని ఆదర్శంగా తీసుకొని అందరూ ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఉప కులాల వారీగా ముందు నియోజకవర్గం స్థాయిలో, ఆ తరువాత మండల స్థాయిలో కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. బోయ, వాల్మీకి లను జగన్ నమ్మించి మోసం చేశారు.ఎన్నో సార్లు జగన్ ప్రధానిని కలిశారు. ఒక్క సారి అయినా బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చాలని అడిగారా? అంత మంది ఎంపిలు ఉన్నారు ఒక్క రోజైనా పార్లమెంట్ లో ఈ అంశం గురించి మాట్లాడారా? టిడిపి హయాంలో సత్యపాల్ కమిటీ వేసి అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం.జగన్ నాలుగేళ్లుగా డ్రామాలు ఆడి ఇప్పుడు కేవలం 4 జిల్లాలో ఉన్న బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చాలని కొత్త తీర్మానం చేసి మీకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లుగీత కార్మికుల పొట్ట కొట్టాడు జగన్. చెట్లను కొట్టేయడం తో పాటు అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు.జగన్ సొంత మద్యం అమ్ముకోవడానికి కల్లు గీత కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తాం. మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం. చెట్ల పెంపకం కోసం సహాయం అందిస్తాం.టిడిపి అధికారంలో ఉన్నప్పుడు



రజకులలకు వాషింగ్ మెషీన్, ఐరెన్ బాక్సులు అందజేసాం. దోబి ఘాట్స్ ఏర్పాటు చేశాం. ఉచిత విద్యుత్ అందజేసాం.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాషింగ్ మెషీన్ తో పాటు రజకులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తామని హామీ ఇచ్చారు. రజకులకి ఎమ్మెల్సీ ఇస్తానని జగన్ మోసం చేశాడని లోకేష్ ఆరోపించారు. మంత్రాలయంలో ఎమ్మెల్యే విషనాగు మత్స్యకారులను వేధిస్తున్నాడన్నారు. వైసిపి పెత్తందారుల చేతిలోకి వెళ్లిపోయిన మత్స్యకారులకు చేసిన చెరువులు అన్ని తిరిగి మత్స్యకారులకు కేటాయిస్తాం.మత్స్యకారుల పొట్ట కొట్టేలా జగన్ తెచ్చిన జీఓ లు అన్ని రద్దు చేస్తామని లోకేష్ వెల్లడించారు. బీసీలకు నిజమైన రాజకీయ, ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి వలనే.బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించింది టిడిపియేనని చెప్పారు. ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించాం. ఆదరణ 2 లో కొన్న పనిముట్లు బిసిలకు ఇవ్వకుండా వాటిని తుప్పు పట్టేలా చేసింది జగన్ ప్రభుత్వం.జగన్ స్థానిక సంస్థల్లో 10 శాతం రిజర్వేషన్లు కట్ చేసి 16,500 మంది బీసీలను పదవులకి దూరం చేశారు.వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల మంది బిసిలపై కేసులు పెట్టి వేధించారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో బీసీలకు కుల ధృవీకరణ పత్రం తీసుకునే హక్కు కూడా లేకుండా పోయింది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల కాపరులను ఆదుకుంటాం. గొర్రెలు కొనడానికి సబ్సిడీ రుణాలు అందిస్తాం. మందులు, దాణా, మేత సబ్సిడీ లో అందిస్తాం. ఇన్సూరెన్స్ పథకం అమలు చేస్తామని వివరించారు. కనకదాస జయంతిని రాష్ట్ర పండుగ గా జరపాలని నిర్ణయం తీసుకున్నాం. బీరప్ప దేవాలయాలు నిర్మాణం కోసం సహాయం చేస్తాం. అర్చకులకు గౌరవ వేతనం కూడా అందిస్తామని లోకేష్ చెప్పారు. వడ్డెర కులస్తులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది.టిడిపి హయాంలో వడ్డెర కులస్తులకు కేటాయించిన మైన్లను జగన్ ప్రభుత్వం లాక్కుంది. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే మీ మైన్ల ను మీకు తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు. పాలిచ్చే ఆవుని వద్దనుకొని, తన్నే దున్నపోతు తెచ్చుకున్నారు. జగన్ ని నమ్మి మోసపోయారని విమర్శించారు. అంతకుముందు పలువురు బీసీ సామాజిక వర్గ ప్రతినిధులు మాట్లాడుతూ పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. బోయ, వాల్మీకి లను ఎస్టీల్లో చేరుస్తామని జగన్ మోసం చేశారు. బోయ, వాల్మీకిలకి ఎటువంటి కుల వృత్తి లేదు. బిసిలకు అమలు అయ్యే ఏ సంక్షేమ కార్యక్రమం మాకు అందడం లేదు. మాదాసి కురువ లకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది. టిడిపి హయాంలో గొర్రెల పెంపకం కోసం సహాయం అందించేవారు. ఇప్పుడు ఆ సంక్షేమ కార్యక్రమాలు జగన్ ప్రభుత్వం ఆపేసింది. వడ్డెర కులస్తులను జగన్ ప్రభుత్వం మోసం చేసింది. మాకు కార్పొరేషన్ ద్వారా ఎటువంటి రుణాలు అందడం లేదు. కల్లు గీత కార్మికులను వైసిపి ప్రభుత్వం కోలుకోలేని దెబ్బకొట్టింది. రజకులను జగన్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది. ఎటువంటి సహాయం అందడం లేదు. మత్స్యకారులను జగన్ ప్రభుత్వం వేధిస్తుంది అని వారంతా లోకేష్ కు విన్నవించారు.

## టొమాటో కు మార్కెటింగ్, నిల్వ సౌకర్యం కల్పిస్తాం

రైతులకు నారా లోకేష్ హామీ



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెటింగ్, నిల్వ సౌకర్యం కల్పించి టమోటా రైతులను ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం మాధవరం శివార్లలో మహిళారైతు సిద్ధాలింగమ్మ యువనేత లోకేష్ ను కలిసి టమోటా పంటను చూపి గోడు వెళ్లబోసుకున్నారు. తమకు 3ఎకరాల పొలం ఉంటే ఎకరాలో టమోటా, రెండెకరాల్లో చెరకు వేశాను. ఎకరా టమోటా పంటకు రూ.70వేలు ఖర్చయితే 10వేలు రాబడి వచ్చింది. కిలో 6రూపాయలు పలుకుతోంది. కూలీ ఖర్చులు కూడా రాకపోవడంతో పంటను చేలోనే వదిలివేశాను. గత ఏడాది రెండెకరాల్లో మిర్చి పంటవేస్తే 2.5లక్షల రూపాయల పెట్టుబడి అయింది. వాగువచ్చి పంట కొట్టుకుపోతే ప్రభుత్వం ఒక్కరూపాయి పరిహారం ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వ హయాంలో పంట నష్టం జరిగితే రూ.70వేల పంటల బీమా సొమ్ము వచ్చింది. ఏటికేడు నష్టాలతో అప్పులు పెరిగిపోతున్నాయో తప్ప లాభం లేదు. ప్రభుత్వం సాయం అందించకపోతే వ్యవసాయం చేయడం కష్టమని తెలిపింది. సిద్ధాలింగమ్మ సమస్యపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టమోటా రైతులను ఆదుకోవడానికి కెచప్ ఫ్యాక్టరీలు పెడతానన్న జగన్ పత్తా లేకుండా పోయారు. పంటలబీమాకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీ పెడుతుందని చెప్పి అన్నదాతలను నట్టేట ముంచాడు. రైతులు పంటనష్టపోతే కనీసం పరిశీలించి అంచనావేసే నాథుడే లేడు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెటింగ్, నిల్వ సౌకర్యం కల్పించి టమోటా రైతులను ఆదుకుంటాం. పంట పెట్టుబడులను తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## వలసలతో పల్లె కన్నీరు పెడుతోంది

ఒక్కో కుటుంబానికీ ఎంత కష్టం వచ్చిందో చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. కుటుంబాలన్నీ వలసలు పోతుంటే పల్లె కన్నీరు పెడుతోంది. ఇంటిల్లిపాదీ మండుటెండల్లో ఉపాధిని వెతుక్కుంటూ వెళ్లి తిరిగి వస్తున్న దృశ్యాలు ఆందోళనకి గురిచేస్తున్నాయి. బడిలో చక్కటి రాతలు నేర్చాల్సిన చిట్టిచేతులు మట్టి పనులకి తల్లిదండ్రులతో తరలిపోతున్నారు. మెతుకు కోసం, బతుకు కోసం వందల కిలోమీటర్లు ప్రమాదకర ప్రయాణం చేస్తున్న వలస జీవులు మన పరదాల హెలికాప్టర్ సీఎం గారికి కనిపించే అవకాశమే లేదు. గురువారం మంత్రాలయం నియోజకవర్గం మాధవరం మీదుగా పాదయాత్ర చేస్తున్నాను. డిసిఎం వ్యానులో పిల్లలతో కలిసి వలస వెళ్లి వస్తున్న కుటుంబాలు ఎదురయ్యాయి. వారితో మాట్లాడేందుకు వ్యాన్ ఎక్కాను. వ్యవసాయానికి నీటివసతి లేక, చేసేందుకు పనిలేక, ధరలు భారమై తెలంగాణ ప్రాంతానికి, గుంటూరుకి వెళ్లి పనులు చేసుకొని తిరిగి వస్తున్నాం అని చెప్పారు. ఏడాదిలో ఆరు నెలలు పనులు కోసం ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన దుస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వలసలు జగన్ రెడ్డి విధ్వంస పాలన విషఫలితం. తెలుగుదేశం ప్రభుత్వం రాగానే యుద్ధప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయానికి నీరందిస్తాం. స్థానికంగానే ఉపాధి దొరికే మార్గాలు చూపుతాం. వలస కష్టాలు లేకుండా చేస్తాం. పల్లె కన్నీరు తుడుస్తాం.

## మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత

నారా లోకేష్ వెల్లడి

టిడిపి హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం చెట్నిహాళ్లి గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా గ్రామంలో మంచినీరు, డ్రైనేజి, వీధిదీపాల సమస్య ఉంది. ఇసుక మాఫియా కారణంగా గ్రామంలో రోడ్లు దెబ్బతింటున్నాయి. శ్మశానవాటికకు రహదారి సౌకర్యం లేదు. గత ప్రభుత్వంలో మంజూరుచేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. టిడిపి ప్రభుత్వం వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక మాఫియాలు విచ్చలవిడిగా రెచ్చిపోతున్నాయి. అధికారంలోకి వచ్చిన వాటర్ గ్రిడ్ ఏర్పాటుచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తాం. చెట్నిహాళ్లి గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

చైతన్యరథం





# ఇంటర్‌లో ప్రతిభ చూపిన పేద మైనార్టీ విద్యార్థినులకు చంద్రబాబు అభినందన

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపిన ఇద్దరు పేద మైనార్టీ విద్యార్థులను టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. నిన్న వచ్చిన ఇంటర్ 2023 ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో పఠాన్ నీలోఫర్ 983/1000 మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో షేక్ రీనా 463/470 మార్కులు సాధించింది. పఠాన్ నీలోఫర్ తండ్రి పంక్చర్ షాప్‌లో పని చేస్తుండగా, షేక్ రీనా తండ్రి భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు. పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు మంచి మార్కులు సాధించడంపై చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. వారికి రూ.10 వేలు చొప్పున ప్రోత్సాహకం అందజేశారు.

# కంటెపూడి గ్రామంలో మహిళలతో ముచ్చటించిన టీడీపీ అధినేత

### - బండి వద్ద షోడా తాగిన చంద్రబాబు నాయుడు -

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలంలోని కంటెపూడి గ్రామంలో దళిత కాలనీ లోని పేద మహిళలతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ముచ్చటించారు. తాడికొండ నియోజకవర్గంలో పర్యటనకు వెళుతూ గ్రామంలో ఉన్న మహిళలతో వివిధ అంశాలపై మాట్లాడారు. వారి రోజు వారీ ఆదాయం, ప్రభుత్వ పథకాలు, ఇంట్లో ఖర్చులు, కరెంట్ బిల్లులు, నిత్యావసర





తెలుసుకున్నారు. ఆర్థిక సమస్యల కారణంగా చదువు నిలిపివేసిన లావణ్య అనే బాలికతో మాట్లాడారు. లావణ్యను చదవించే బాధ్యత తాను తీసుకుంటానని ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు. పెరిగిన మద్యం ధరలు తమ ఇళ్లలో ఎలాంటి ఆర్థిక సమస్యలు సృష్టిస్తున్నాయి....కరెంట్ బిల్లులు ఎలా భారంగా మారాయి అనేది మహిళలు



వస్తువుల ధరలు, పిల్లల చదువుల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మహిళలు పెరిగిన ఖర్చుల గురించి చంద్రబాబుకు వివరించారు. అక్కడే ఉన్న విభిన్న ప్రతిభావంతురాలు నాగలక్ష్మి తో చంద్రబాబు మాట్లాడారు. అమె కష్టాలు తెలుసుకుని లక్ష రూపాయల ఆర్థిక సాయం, ట్రై సైకిల్ ఇస్తామని చెప్పారు. విద్యార్థులతో మాట్లాడి వారు ఏం చదువుతున్నారో టీడీపీ అధినేత



వివరించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన కారణంగా ఆదాయం సరిపోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం తాను ఏం చెయ్యబోతున్నాను అనే అంశంపై తన ఆలోచనలను చంద్రబాబు వారికి వివరించారు. గ్రామం నుంచి వెళుతూ ఆ పక్కనే ఉన్న షోడా బండి వద్ద చంద్రబాబు షోడా తాగారు. షోడా బాగుంది అంటూ బండి యజమాని అయిన మహిళను అభినందించారు.



# రాష్ట్రంలో పోలీసుల పక్షపాత ధోరణి

### డీజీపీకి చంద్రబాబు నాయుడు లేఖ



- రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ చట్టాన్ని ధిక్కరించి పక్షపాత ధోరణితో పనిచేస్తోంది
- కుప్పం నియోజకవర్గంలో టీడీపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులే అందుకు ప్రత్యక్ష సాక్ష్యం
- కుప్పం నియోజవకర్గంలో పోలీసులు టీడీపీ కార్యకర్తల్ని అక్రమ కేసులతో వేధిస్తున్నారు
- వైసీపీ నేతల ఆదేశాలతో 34 మంది టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులతో రౌడీషీట్లు ఓపెన్ చేసేందుకు రంగం సిద్ధం చేశారు
- పోలీసులు వైసీపీ నాయకుల పట్ల ఒకలా టీడీపీ నాయకుల పట్ల మరోలా వ్యవహరిస్తున్నారు
- పోలీసు, రెవిన్యూ అధికారులు కలిసి టీడీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారు
- ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సైతం దుర్వినియోగం చేస్తున్నారు
- టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించిన డీఎస్పీ సుధాకర్ రెడ్డి, సీఐ శ్రీధర్, ఎస్సై కృష్ణయ్యపై వెంటనే చర్యలు తీసుకోవాలి



తాడికొండ నియోజకవర్గ పర్యటనకు వెళ్తూ దారిలో కూలీలతో ముచ్చటించి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు



# పరిహారం చెక్ ఏమైంది మంత్రి అంబటీ?

### టీడీపీ అధినేత చంద్రబాబు ట్వీట్



పరిహారంలో వాటా ఇవ్వలేదని మృతుని కుటుంబానికి చెక్ ఇవ్వకుండా మంత్రి అంబటి తొక్కిపట్టిన విషయాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాటు ట్వీట్ చేశారు. బాధిత కుటుబంతో సెల్ఫీ దిగి మంత్రి అవినీతిని ప్రస్తావిస్తూ సిఎంకు ఆయన సెల్ఫీ చాలెంజ్ విసిరారు. సత్తెన పల్లిలో తనను కలిసిన బాధిత తురక గంగమ్మ కుటుంబానికి పార్టీ నుంచి రూ. 2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన చంద్రబాబు కుమార్తెను చదివిస్తానని తురక గంగమ్మ కుటుంబానికి హామీ ఇచ్చారు. రూ.5 లక్షల పరిహారంలో సగం కమిషన్‌గా ఇవ్వలేదని తొక్కిపట్టిన చెక్కును బాధిత కుటుంబానికి ఎప్పుడిస్తారు మంత్రి అంబటి గారూ? ఆ చెక్ ఇప్పుడు ఎక్కడ ఉంది? నిన్న నా సభకు రాకుండా బాధితులు తురక గంగమ్మ, పర్లయ్య కుటుంబాన్ని పోలీసులతో ఎందుకు నిర్బంధించారు? నా సెల్ఫీ ఛాలెంజ్‌కు సమాధానం చెప్పగలరా అంటూ అ ట్వీట్‌లో పేర్కొన్నారు.

# గృహసారధులు, కన్వీనర్ల వ్యవస్థను రద్దు చేయాలి

**ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సదస్సు డిమాండ్**





విజయవాడలోని. బందర్ రోడ్. బాలోత్సవ భవన్లో ఉమ్మడి కృష్ణాజిల్లా సర్పంచుల సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు మాట్లాడుతూ గ్రామపంచాయతీల సర్పంచుల ఆధీనంలోకి గ్రామ సచివాలయాలను వాలంటీర్లను తీసుకురావాలి. గృహసారుదులను, సచివాలయ కన్వీనర్ల రాజకీయ పార్టీ వ్యవస్థను రద్దు చేయాలి. ప్రస్తుతం వారు గ్రామపంచాయతీలకు, సర్పంచులకు సమాంతర పోటీ వ్యవస్థగా పనిచేస్తున్నారు. సర్పంచులు, వార్డు మెంబర్లు చేయవలసిన పనులను సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు మాకు సమాంతరంగా పోటీగా చేస్తున్నారు.ఇది రాజ్యాంగ విరుద్ధం. 73, 74 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని ఆర్టికల్ 243 జి, 11 వ షెడ్యూల్లో గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 29 అంశాలు – శాఖల ప్రకారం గ్రామ సచివాలయాలు, సచివాలయ సెక్రటరీలు, గ్రామ వాలంటీర్లు సర్పంచ్ల ఆధీనంలోనే పనిచేయాలి. ఇది సర్పంచుల ఆత్మాభిమానం. ఆత్మగౌరవం, గౌరవ మర్యాదలను కాలరాసినట్లే. రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచుల కంటే తాత్కాలిక ఉద్యోగులైన వాలంటీర్లకి ఎక్కువ అధికారం ఉండటం. గృహసారథులు. కన్వీనర్ల పేరిట రాజకీయ పార్టీల నాయకులు పెత్తనం చేయడం సిగ్గుచేటు అయిన విషయం. సర్పంచుల అధికారాలను గృహ సారుదులు. కన్వీనర్లు. వాలంటీర్లు హైజాక్ చేస్తుంటే మేము చూస్తూ ఊరుకునేది లేదు అని రాజేంద్రప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి ,గౌరవ సలహాదారులు ముల్లంగి రామకృష్ణా రెడ్డి, ఆచారి గారు, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ ,చిత్తూర్ జిల్లా అధ్యక్షులు చుక్క ధనుంజయ యాదవ్, చాంబర్ ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొండబాబు. రాష్ట్ర అధికార ప్రతినిధి గల్లా తిమోతి, కాగితా గోపాల్ రావు జాయింట్ సెక్రెటరీ, ముప్పనేని రవి ప్రసాద్, మారుతి, పంచాయతీ రాజ్ చాంబర్, సర్పంచుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎన్టీఆర్ అసెంబ్లీ, చారిత్రక ప్రసంగాల ఆవిష్కరణ సభ

ఎన్టీఆర్ లిటరేచర్, సావనీయర్ అండ్ వెబ్సైటు కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 సాయంత్రం నాలుగునర్ర గంటలకు. విజయవాడ పోరంకిలోని అనుమోలు గార్డెన్స్లో ఎన్టీఆర్ అసెంబ్లీ, చారిత్రిక ప్రసంగాల ఆవిష్కరణ సభ జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా, ఆల్ ఇండియా సూపర్ స్టార్ రజనికాంత్, యువరత్న నందమూరి బాలకృష్ణ విశిష్ట అతిథులుగా, ప్రముఖ జాతీయ జర్నలిస్ట్ వెంకటనారాయణ ప్రత్యేక అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొటారు.

సాయంత్రం 4.30 బుర్రకథ. ప్రఖ్యాత బుర్రకథకుడు నాజర్ కుమారుడు బాబూజీ బృందం.
సాయంత్రం 4.50 మన దేశం సినిమా నుండి ఎన్టీఆర్ నటించిన తొలి సన్నివేశం. రచన : భగీరథ
సాయంత్రం 4.55 తెల్లన్నం షార్ట్ ఫిలిం.
సాయంత్రం 5.00 అన్నగారికి నివాళిగా అట్లూరి నారాయణరావు ప్రేమ పూర్వక సమర్పణ..జయ జయహే గీతం
సాయంత్రం 5.05 మాయాబజార్ సినిమాలోని ఒక సన్నివేశం ....ప్రఖ్యాత రంగస్థలం నటుడు గుమ్మడి గోపాలకృష్ణచే. రచన : భగీరథ
సాయంత్రం 5.10 మా హక్కు .షార్ట్ ఫిలిం
సాయంత్రం 5.20 బ్యాలే
సాయంత్రం 5.35 సాంప్రదాయ నృత్యం ,సౌమ్య బృందం
సాయంత్రం 5.40 ఎన్టీఆర్ ఆడియో విడియో
సాయంత్రం 5.45 అతిథులు ఆహ్వాన కార్యక్రమం ప్రారంభం
సాయంత్రం 6.00 జ్యోతి ప్రజ్వలన
సాయంత్రం 6.10 మా తెలుగు తల్లికి గీతాలాపన
సాయంత్రం 6.15 కమిటీ అధ్యక్షుడు. టీడీ జనార్దన్ స్వాగత ఉపన్యాసం
సాయంత్రం 6.20 నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ శాసనసభ ప్రసంగాలు పుస్తకావిష్కరణ చేసి ఎస్ వెంకటనారాయణ అందజేస్తారు
సాయంత్రం 6.25 రజనీకాంత్ ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలు పుస్తకావిష్కరణ చేసి బాలకృష్ణకు అందజేస్తారు
సాయంత్రం 6.30 విక్రం పూలా గారు పుస్తకాలను పరిచయం చేస్తారు
సాయంత్రం 6.35 అతిథుల సత్కారాలు
రాత్రి 7.00 వెంకటనారాయణ సందేశం
రాత్రి 7.10 నందమూరి బాలకృష్ణ ప్రసంగం
రాత్రి 7.20 రజనీకాంత్ ప్రసంగం
రాత్రి 7.35 నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం
రాత్రి 8.00 అట్లూరి అశ్విన్ వందన సమర్పణ



# చెరకు రైతుల సమస్యకు ప్రత్యామ్నాయ మార్గం చూస్తాం

**రైతులకు నారా లోకేష్ హామీ**

టిడిపి అధికారంలోకి రాగానే చెరకు రైతుల సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాన్ని అన్వేషిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా గురువారం మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం మాధవరం గ్రామస్తులు యువనేత నారా లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. తమ గ్రామంలో చెరకు అధికంగా పండిస్తున్నాం. చెరకు అమ్ముకోవడానికి కర్నూలులో ఎక్కడా సుగర్ ఫ్యాక్టరీలు లేవు. ఫలితంగా రోడ్లపైనే చెరకు అమ్ముకోవాల్సి వస్తోంది. నకిలీ విత్తనాల సమస్య అధికంగా ఉంది. టిడిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మా ప్రాంతంలో సుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలి. ఎరువులు. విత్తనాలు, పురుగుమందుల ధరలు నియంత్రించాలి. రైతులు పండించిన ప్రతిపంటకు మద్దతు ధర నిర్ణయించాలి. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. పాదయాత్ర సమయంలో రూ.3,500 కోట్ల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటుచేసి రైతులను ఆదుకుంటానని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక ముఖం చాటేశాడు. టిడిపి అధికారంలోకి వచ్చాక నకిలీ విత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటాం. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందేలా చర్యలు చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు.

# కొంతమంది కుర్రాళ్ళు పుట్టుకతో వృద్ధులు

**- సయ్యద్ రఫీ ట్వీట్**



జగన్ గారు, మీరు చంద్రబాబు గారి వయస్సును ఎగతాళి చేస్తున్నారని అంటూ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ట్వీట్ చేశారు. 'కొంతమంది కుర్రాళ్ళు పుట్టుకతో వృద్ధులు ' అనే గేయం మహాకవి శ్రీశ్రీ మీలాంటి వాళ్ళ కోసమే రాశారు. ప్రజలు చంద్రబాబులో చూస్తున్నది ఆయన వయస్సు ను కాదు. ఆయనలోని దార్శనికతను. అలాగే మీలో ఒక విధ్వంసకుడిని ప్రజలు చూస్తున్నారని ఆయన హార్ట్ ట్వీట్లో వ్యాఖ్యానించారు.





మేడి కొండురులో జరిగిని పార్టీ అధినేత చంద్రబాబు సభకు ర్యాలీగా తరలి వెళ్లిన గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నసీర్ అహ్మద్ అభిమానులు

చైతన్యరథం

# ఆంధ్రప్రదేశ్‌కు అమరావతే రాజధాని



(మొదటి పేజి తరువాయి)

ఉండాలని అమరావతిని సంకల్పించాను. నాడు రాజధాని నిర్మాణానికి డబ్బులు లేవు. అప్పుడే ఆలోచించి ల్యాండ్ పూలింగ్ పథకం తీసుకువచ్చి భూములు సేకరించాను. 29 వేల మంది రైతులు, 33 వేల ఎకరాలు ఇవ్వడం అనేది ప్రపంచంలోనే చరిత్ర అని పేర్కొన్నారు. రైతులు భూములు ఇచ్చి మంచి రాజధాని కట్టమని కోరారు. ఒకప్పుడు మన రోడ్లు అధ్వాన్నంగా ఉండేవి. అప్పుడే ప్రైవేటు పార్టనర్ షిప్ తో రోడ్ల నిర్మాణంచేపట్టాం. దీంతో దేశంలో అద్భుతమైన రోడ్లు అందుబాటులోకి వచ్చాయి. నాడు పోర్టులు, విద్యుత్, ఎయిర్ పోర్టులు, టెలికాం సెక్టార్ లో సంస్కరణలు తీసుకువచ్చాం. ప్రభుత్వం, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంతో నాడు ప్రాజెక్టులు రూపకల్పన చేశాము. ఇందులో భాగంగానే ఒక్కపైసా ఖర్చులేకుండా హైటెక్ సిటీ కట్టాం.దీంతో ఆ ప్రాంతం రూపు మారిపోయింది అని వివరించారు. ఒకప్పుడు ఎకరా భూమి 10 వేలు 20 వేలు. ఇప్పుడు హైదరాబాద్ లో ఎకరం భూమి 30 కోట్లు, 40 కోట్లు కెసీఆర్ కూడా అన్నాడు. ఒకప్పుడు ఎపిలో భూముల రేట్లు ఎక్కువగా ఉండేవి. కానీ ఇప్పుడు తెలంగాణలో భూముల రేట్లు ఎక్కువ అన్నాడు. దీనికి సిగ్గుపడాలన్నారు. ఎన్నికల ముందు ఇదే రాజధాని అని జగన్ అన్నాడు. ఇక్కడే ఇల్లు కట్టుకున్నా అన్నాడు. ఎందుకు నీ ఇల్లు తగలబెట్టడానికా? నాడే మూడు రాజధానులు అంటే జగన్ తాట తీసేవారు. రాజధానిపై కుల ముద్ర వేశారు. అన్ని కులాల వారూ భూములు ఇచ్చారు. అలాంటి చోట ఒక కులం పేరు పెట్టి రాజధానిపై కుట్ర చేశారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ భూమి గట్టిగా ఉండదు. ఫౌండేషన్ ఖర్చు ఎక్కువ అవుతుంది అన్నారు. కానీ సాంకేతికంగా అదీ తప్పుడు ప్రచారం అని తేలింది. తరువాత అమరావతి భూముల్లో కుంభకోణం అన్నాడు. కానీ కొండను తవ్వి ఎలుకను కాదు కదా. బొద్దు కూడా పట్టుకోలేకపోయాడు అని విమర్శించారు. తరువాత అసైన్డ్ భూముల అంటూ ఏవేవో ఆరోపణలు చేశాడు. అసైన్డ్ భూములకు కూడా లాండ్ పూలింగ్ లో డబ్బులు ఇచ్చిన ఘనత టీడీపీది అని చెప్పారు. రౌతు కూలీలకు ఇవ్వాల్సిన పెన్షన్ కూడా ఇవ్వలేదు. మనం రూ. 2500 రైతుకూలీలకు ఇచ్చామన్నారు. ఈ గుంటూరు జిల్లాలో రాజధాని రావాలి అని ప్రజలందరి కోరిక. రాష్ట్రానికి నడి మధ్యలో ఉన్న ప్రాంతం ఈ అమరావతి ప్రాంతం. మనం కట్టిన అసెంబ్లీలో. మనం కట్టిన సచివాలయంలో కూర్చుని వాటిపై ఆరోపణలు చేస్తున్న ఫేక్ ఫెలోఈ ముఖ్యమంత్రి. మనం బ్రహ్మాండమైన బిల్డింగ్ కట్టాం. వాటిని గ్రాఫిక్స్ అంటున్న మంత్రులు వాటి పైకి ఎక్కి దూకితే తెలుస్తుంది. వాళ్ల శని విరగడవుతుంది అని ధ్వజమెత్తారు. పోలీసులు అమరావతి ఉద్యమ కారులపై దారుణంగా వ్యవహరించారు. రైతులపై వందల కేసులు పెట్టారు. 2 వేల మందిపై కేసుల పెట్టారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడికి వస్తూ కంటెపూడి అనే గ్రామానికి వెళ్లాను. అక్కడ పేదల పరిస్థితి చూసి చాలా బాధ కలిగింది. సిఎం విద్యా దీవెన, అమ్మఒడి ఇచ్చాను. అందరూ చదువుకున్నారు అంటున్నాడు. ఇంట్లో ఇద్దరు ఉంటే ఒక్కరే చదువుకోవాలా? ఎస్ సిల పిల్లలు చదువుకోకూడదా? ఒక్కరికి అమ్మ ఒడి ఇస్తే మిగిలిన పిల్లలు చదువుకోవద్దా.?ఆర్థిక ఇబ్బందులతో చదువు ఆపేసిన లావణ్య అనే ఆ బాలికను నేను చదివిస్తా అని చెప్పానని చంద్రబాబు తెలిపారు. ఎంతో మంది పిల్లలు చదువులు మానేసి పొలం పనికి పోయారు. ఈ సైకో సిఎంకు సిగ్గు ఉందా అని నేను అడుగుతున్నా సత్తెన పల్లిలో అక్కడి ఎమ్మెల్యే ఒక బాధిత కుటుంబానికి 5 లక్షల పరిహారం వస్తే దానిలో కూడా వాటా అడిగాడు. వీళ్లు మనుషులా? శవాలపై చిల్లర వేరుకునే వ్యక్తులా? అడిగినట్లు రెండున్నర లక్షలు ఇవ్వలేదని ఆ చెక్ బాధి కుటుంబానికి రాకుండా చేశారు. ఆ కుటుంబానికి రెండు లక్షల సాయం ప్రకటించా. వారి బిడ్డను చదివిస్తా అని ప్రకటించాఅని వివరించారు. కంటెపూడి గ్రామంలో విభిన్నప్రతిభావంతురాలికి కనీసం ట్రై సైకిల్ కూడా ఇవ్వలేని ప్రభుత్వం ఏం సమాధానం చెపుతుంది అని ప్రశ్నించారు. ఈ వైసిపీ ప్రభుత్వంలో అన్ని ధరలూ పెరిగాయి. నిత్యావసర వస్తువులు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పన్నులతో ప్రజల రక్తం పీల్చే ప్రభుత్వం ఇది ఈ ప్రాంతంలో దొరికే ఇసుక ఎందుకు మనకు దొరకడం లేదు. ఇక్కడ ఉన్న వైసీపీ ఎంపీ ఇసుక అక్రమాలు చేస్తున్నాడు అని ఆరోపించారు. ఒక ట్రాక్టర్ ఇసుక 5 వేలు. ఒక లారీ ఇసుక 75 వేలు. ఈ డబ్బు అంతా ఎక్కడికి పోతుంది. తాడేపల్లి కొంపకు పోతుంది. రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలు తీస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తోపుడు బండ్ల వద్దకూడా గూగుల్ పే ఉంది. పేటిఎం ఉంది. మరి బ్రాందీ షాపుల వద్ద ఎందుకు ఆన్లైన్ పేమెంట్ లేదు. వైన్ షాపుల్లో సొమ్మంతా ఎక్కడికి పోతుంది తాడేపల్లి కొంపకు పోతుందని ఆరోపించారు. రాష్ట్రానికి ఆదాయం రావాలి అంటే రాజధాని రావాలి అని ఒక సాధారణ మహిళ నన్ను కలిసి చెప్పింది. ఆ మహిళకు ఉన్న అవగాహన కూడా సిఎంకు లేదు అని విమర్శించారు.

### డ్రామాలు ఆడుతున్నారు

బాబాయి గొడ్డలి వేటు. కోడికత్తి డ్రామా. పింక్ డైమండ్. అమరావతిపై డ్రామాలు. ఇలా అన్ని అంశాలపై డ్రామాలు ఆడిన వ్యక్తి జగన్ అని చంద్రబాబు పేర్కొన్నారు. తండ్రి చనిపోతే సిఎం అవ్వాలని సంతకాలు సేకరించిన వ్యక్తి జగన్ తాను జైల్లో ఉన్న సమయంలో నువ్వు నా బాణం అని చెల్లిని తిప్పిన వ్యక్తి జగన్. ఇప్పుడు ఆ చెల్లి ఎక్కడ ఉంది. కన్నతల్లి విషయంలో కనీస పరామర్శ చేయని వ్యక్తి జగన్ రెడ్డి. తల్లిని చెల్లిని అభిమానించని జగన్. మనల్ని చూస్తాడా?

వివేకా హత్యలో షర్మిల వ్యాఖ్యలకు జగన్ సిగ్గుతెచ్చుకోవాలన్నారు. జగన్ ఎంత పెద్ద నటుడో చూడండి. ఒక కన్ను ఇంకో కన్ను పొడుచుకుంటుందా అన్నాడు. జగన్ నటనకు ఆస్కార్ ఇవ్వాలి అని ఎద్దేవా చేశారు. జగన్ నా వయసు గురించి మాట్లాడుతున్నాడు. జగన్ నాకు వయసు ఒక నెంబరే. నాకున్న స్పిరిట్ నీకు లేదు. 40 ఏళ్లలో చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగు దేశం పార్టీ. అభివృద్ది కి చిరునామా తెలుగు దేశం పార్టీ నాడు ఉన్న అన్నక్యాంటీన్ ఇప్పుడు ఎందుకు లేదు?చంద్రన్న భీమా వస్తుందా? ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### పేదరిక నిర్మూలన

సమాజంలో పేదరికం పోవాల్సి ఉంది. దీని కోసమే నేను పిపిపిపి అనే ఒక విధానాన్ని ప్రతిపాదించాను అని చంద్రబాబు చెప్పారు. పబ్లిక్, ప్రైవేట్, ప్రజ లతో కలిసి పార్టనర్ షిప్ తో ఏర్పాటు అయిన నగరమే, ఈ అమరావతి నగరం. అమరావతి పూర్తి అయ్యి ఉంటే రెండు నుంచి 5 లక్షల కోట్ల ఆదాయం వచ్చేది ప్రతి ఒక్కరికి ఉద్యోగం వచ్చేది. ఇప్పుడే కూలీలతో మాట్లాడాను. వారు కూలీ పని కోసం కర్నూలు నుంచి అమరావతి ప్రాంతానికి వచ్చారు అని చెప్పారు. అమరావతి పూర్తి అయ్యి ఉంటే ప్రభుత్వానికి వేల కోట్ల ఆదాయం. లక్షల మందికి ఉద్యోగాలు, ఉపాధి లభించేది. అలాంటి రాజధానిని నాశనం చేసిన వ్యక్తి ఈ జగన్ అని విమర్శించారు. గుంటూరు జిల్లాలో మూడు రోజులగా పర్యటన చేస్తున్నాను. మీ స్పందన చూశాను. నాకు ఏమాత్రం అనుమానం లేదు. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా వైసీపీ ఓడిపోవడం ఖాయం ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ ని బంగాళా ఖాతంలో కలిపేయాలి అని పిలుపునిచ్చారు. జగన్ వైనాట్ కుప్పం అంటున్నాడు. వైనాట్ కుప్పం కాదు. ఇప్పుడు చెపుతున్నా వైనాట్ పులివెందుల వచ్చే ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగురుతుంది. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీని అక్కడే ఓడించాను అని చంద్రబాబు వెల్లడించారు. చేపలు పట్టుకునే చిన్న గ్రామం సింగపూర్. ఎడారి ఉండే దుబాయి ఎలా అభివృద్ధి చెందాయో చూశాం. పుణ్యభూమి. అన్ని సంపదలు ఉన్న అమరావతిని శ్మశానం చేస్తున్నాడు. పేదలను ఎలా కోటీశ్వరులను చేస్తావు అంటున్నాడు. చేసి చూపిస్తాం. జగన్ దగ్గర ఉన్న ఆదాయం తీస్తే 43 వేల మంది కోటీశ్వరులు కావచ్చు అని పేర్కొన్నారు. ఉద్యోగులకు పిఆర్సి లేదు. సిపిఎస్ రద్దు చేయలేదు. పోలీసులకు సరెండర్ లీవుల డబ్బులు చెల్లించలేదు. పదవీ విరమణ పొందితే కూడా చెల్లింపులు చేయడం లేదు.జగన్ ఒక స్టిక్కర్ సిఎం. మీఇంట్లో జగన్ స్టిక్కర్ వేస్తే దాని పక్కన 6093 అని రాయండి. అది జగన్ ఖైదీ నెంబర్ జగన్ బొమ్మ ఉండాల్సింది మన గోడలపై కాదు. పోలీస్ స్టేషన్ లో అని చెప్పారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒక్క సీటు కూడా వైసీపీ గెలవకూడదు. మళ్లీ వైసీపీకి ఓటు వేస్తే ఉరి వేసుకోవాల్సిందే అని చంద్రబాబు పేర్కొన్నారు.





చైతన్యరథం

https://www.telugudesam.org/



ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన నందమూరి తారకరామారావు అంబేద్కర్‌కు నిజమైన వారసుడు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే నాటి కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్‌కు భారతరత్న ప్రకటించింది.

- పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే

## దళితుల అభ్యున్నతి సంక్షేమానికి కృషి చేసింది టిడిపినే : మాజీ మంత్రి కోండ్రు



దళితుల అభ్యున్నతి సంక్షేమానికి కృషి చేసింది తెదేపా: మాజీ మంత్రి కోండ్రు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీమోహన్ వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు గుప్పిస్తూ వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో విధ్వంస ఖాండకు తెరలేపారని మండి పడుతూ దళితుల అభ్యున్నతి సంక్షేమానికి కృషి చేసింది టిడిపి అని కోండ్రు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు మరియు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం.కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదని కోండ్రు ఆరోపించారు. జగన్ వచ్చాక ఏకంగా 100 సంక్షేమ పథకాలు రద్దుచేశారని,అందులో 28 పథకాలు దళితులకు చెందినవేనన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రతీ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తూ ప్రజా స్వేచ్ఛను హరిస్తున్నారన్నారు.ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం కనుమరుగైందన్నారు. నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరిగిందన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని దళిత ద్రోహిగా చిత్రీకరించేందుకు తెరవెనుక నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాజకీయం చేస్తున్నారని కోండ్రు ఆరోపించారు.

## అలమండ గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం

**మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి**



జామి మండలం, అలమండ గ్రామంలోని టీడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు లగుడు అప్పలనాయుడు మాస్టారు, లగుడు చిన్న వెంకటరావు, ఎంపీటీసీ డెక్క శ్రీను ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రతిష్టాకంగా చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమములో భాగంగా అలమండ గ్రామంలో రాష్ట్ర ప్రజలపైన వైసీపీ ప్రభుత్వం మోపిన, పెంచిన నిత్యావసరాల సరుకుల ధరలు, వంట గ్యాస్, కరెంట్ బిల్లు వంటి వాటిపైన ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీఅప్పల రాంప్రసాద్ పాల్గొన్నారు. అలమండ గ్రామంలో ఉన్న మహిళలు హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలుకుతూ బ్రమరథం పట్టారు. అనంతరం అలమండ గ్రామంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పరిపాలన చేతకాని వైసీపీ ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లలో నిత్యావసరాల సరుకుల ధరలు ఆకాశాన్ని అంటే విధంగా ప్రతీ మధ్యతరగతి సామాన్యులు గానీ, రోజువారీ కూలీ వాడు గానీ, నిరుపేదవాడు గానీ సరిగ్గా కొనుకొని తినే పరిస్థితి నేడు ఆంధ్ర రాష్ట్రములో కనిపించడం లేదు. తెలుగుదేశం పార్టీ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు.

## కమల షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని విడుదల చేసిన కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామంలోని లోకల్ టాలెంట్ యం.జె స్టూడియోస్ ఆధ్వర్యంలో నిర్మించబడిన కమల షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని విడుదల చేయుటకు శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ శ్రీమతి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం కోళ్ల లలిత కుమారి చేతులు మీదుగా కమల షార్ట్ ఫిల్మ్ చిత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ చిత్రంలో హీరో వాకాడ బాలు, హీరోయిన్ ఐశ్వర్య తదితరులు తారాగణంగా ఉన్నారు. ఈ చిత్రానికి కొరియోగ్రాఫర్‌గా రాక్ స్టార్



రాజేష్, నిర్మాతగా కమల టీమ్, కథ సత్య స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఎస్.టి.ఆర్. మొదలగు వారు పనిచేశారు. ఈ చిత్రంలో నటించిన నూతన నటీ నటీమణులకు, టెక్నికల్ టీమ్ లో పనిచేసిన వారికీ, కొరియోగ్రాఫర్, నిర్మాత, కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అందరికీ కోళ్ల దంపతులు అభినందనలు తెలియజేశారు.

## సాయి కల్యాణి పోరాటం స్ఫూర్తిదాయకం

**కుటుంబసభ్యులకు పర్వతనేని గంగాధర్, టీడీపీ నేతలు పరామర్శ**

అక్రమ కేసులు, అరెస్టులకు భయపడకుండా వైకాపా ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై పోరాడటం అభినందనీయమని నూజివీడు నియోజకవర్గ టీడీపీ నాయకులు, పర్వతనేని గంగాధర్ పేర్కొన్నారు. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి సందర్భంగా కారు ధ్వంసం కావడంతో పాటు, రెండు అక్రమ కేసుల్లో అరెస్టుకు గురైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి కల్యాణి బెయిల్పై



ఇటీవల విడుదలైన సందర్భంగా ఆమెను పరామర్శించేందుకు గురువారంనాడు కృష్ణా జిల్లా, గన్నవరం నియోజకవర్గం, బాపులపాడు మండలం, హనుమాన్ జంక్షన్లోని వారి నివాసానికి పర్వతనేని గంగాధర్ వచ్చారు.

## బచ్చుల అర్జునుడు కుటుంబ సభ్యులకు సాయి కల్యాణి పరామర్శ



మార్చ్ 2వ తేదీన విజయవాడలోని రమేష్ హాస్పిటల్ లో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ, బచ్చుల అర్జునుడు చికిత్స పొందుతూ గుండెపోటుకు గురై మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గన్నవరం దాడి ఘటన కేసుల్లో ఇటీవల బెయిల్ పై విడుదలైన తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మూల్పూరి సాయి కళ్యాణి ఆయన కుటుంబ సభ్యులను మచిలీపట్నంలోని వారి నివాసంలో పరామర్శించి ధైర్యం చెబుతూ, ఆయన చిత్రపటానికి నివాళ్ళు అర్పించి సంతాపం తెలియజేశారు.నెల రోజులు పైన చికిత్స తీసుకుంటూ, సంపూర్ణ ఆరోగ్యంతో కొలుకుంటారు అనుకున్న సమయంలో అర్జునుడు మరణ వార్త వినడం అనేది కలిచి వేసింది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనైతిక విధానాలను, నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు అర్జునుడు ప్రశ్నిస్తూ వచ్చారని సాయి కల్యాణి గుర్తుచేసుకున్నారు.

## ఘనంగా పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు



తెలుగుదేశం పార్టీ ఫైర్ బ్రాండ్, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నేతలు గుజ్జర్లపూడి బాబురావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి దొంతు చిన్నా, రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తిలు పట్టాభిరామ్‌చే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ... పార్టీ పటిష్టతకు అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి పట్టాభి అని... జగన్‌రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ అవినీతి పాలకుల గుండెల్లో సింహస్వప్నమై నిలిచారన్నారు. వైసీపీ రౌడీ మూకలు అనేక సార్లు భౌతిక దాడులకు పాల్పడినా... వెన్నుచూపని వీరుడిలా పోరాడుతున్నారని కొనియాడారు. వైసీపీ ప్రభుత్వ ప్రతి అవినీతి, అక్రమాలను చీల్చిచెండుతున్న విధానాన్ని తట్టుకోలేని జగన్ రెడ్డి అక్రమ కేసుల్లో ఇరికించి రాక్షస ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, భవిష్యత్తు ప్రణాళికను ప్రజల్లోకి నేరుగా తీసుకెళ్లడంలో పట్టాభి సఫలీకృతమైయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వ అరాచకాలను నిత్యం ప్రశ్నిస్తూ ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిమెళ్ళ నరేంద్ర, పామర్తి కిషోర్ బాబు, పరిశీలకులు హరిబాబు నాయుడు, జాస్తి శేషు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం

https://www.telugudesam.org/

రోడ్లపైకి జనం రాకూడదని నిషేధం విధిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతారా? గతంలో ఆంక్షలు ఉంటే మీరు పాదయాత్రలు చేసేవారా? బందోబస్తు ఇవ్వటం చేతకాకే నిబంధనలు. చంద్రబాబు సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది.

– దేవినేని ఉమా మహేశ్వర రావు, మాజీ మంత్రి



# వైసీపీ అధికారంలోకి వచ్చాక కార్మికులు కుదేలయ్యారు!

## కార్మిక బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణలో టీడిపి నేత బొండా ఉమా



జగన్ అధికారంలోకి వచ్చాక కార్మిక లోకం కుదేలైందని టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. విశాఖ జిల్లాలోని గాజువాకలో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో మే డే సందర్భంగా కార్మిక బహిరంగ సభ పోస్టర్‌ను ఆయన విజయవాడలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు నేటికీ ఇబ్బంది పడుతున్నారు పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయి రవాణా రంగం కార్మికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెడితే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుంది. వీటిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో మేడే బహిరంగ కార్మిక సభకు కార్మిక లోకం మొత్తం తరలిరావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, తీయాల అప్పారావు, లక్కిశెట్టి కనకారావు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శాంతి బాబు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టిఎన్‌టియుసిఅధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు గరిమెళ్ళ చిన్నా లక్కిశెట్టి శ్రీనివాసరావు, ముని అప్పలస్వామి, సుబ్రహ్మణ్యం, శివయ్య సురేంద్ర, నాగ, రాజు, ఆనంద్, రాజాలింగం, కార్మిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పామర్రులో 'ఇదేం ఖర్మ-మన రాష్ట్రానికి'



పామర్రు టౌన్‌లో గురువారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి వర్ల కుమార్‌రాజా ఆధ్వర్యంలో పామర్రులో "ఇదేం ఖర్మ - మన రాష్ట్రానికి" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతుల సమస్యలు, అక్రమ ఇసుక విధానం, విద్యుత్ ఛార్జీలు పెంపు వంటి అనేక సమస్యల గురించి ప్రజలకు వివరించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, టౌన్ అధ్యక్షులు పరసా సుబ్రహ్మణ్యం, టౌన్ కార్యదర్శి మంతెన రామాంజనేయులు, పామర్తి శేఖర్, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి పానుగంటి సందీప్, నియోజకవర్గం తెలుగుయూవత అధ్యక్షులు కెదరాశిపల్లి శ్రీనివాస్, జేజి బాబు, కోటే మనోజ్, చాట్ల చిన్న రమేష్, తుంగల అంజిబాబు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి.. సైకిల్ పాలన రావాలి



ప్రజల కష్టాలు తీరాలంటే సైకో పోవాలి.. సైకిల్ పాలన రావాలి అంటూ టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. మైలవరం మండలం, వెల్వడం గ్రామంలో గురువారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాష్ట్ర పార్టీ మాజీ కార్యదర్శి కోమటి సుధాకర్ రావు పార్టీ శ్రేణులతో కలసి పాల్గొన్నారు. వైసీపీ పాలనలో, జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో 15 అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరుపున టీడీపీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా 091- 92612 92612 నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వాలని దేవినేని ఉమా కోరారు

## కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధ్వర్యంలో అన్నా క్యాంటీన్ నిర్విరామంగా కొనసాగుతోంది. 297వ రోజు యలవర్తి ఇలాన్ ఆరుష్ పుట్టిన రోజు సందర్భంగా వారి తాతయ్య యలవర్తి అచ్యుతరామయ్య దంపతుల వితరణతో అన్న క్యాంటీన్ నిర్వహించారు. పద్మనాభుని కుటుంబరావు, వెంకటేశ్వరరావు, విశ్వనాథం, వెంకటేశ్వరరావు, ఎలవర్తి రామ్మోహన్ రావు, ఎలవర్తి కోటేశ్వరావు, గుత్తికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## టీడీపీ యాప్ ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మన టీడీపీ యాప్ ద్వారా ఎలాంటి సమస్యనైనా అగ్ర నాయకులకు తెలుపవచ్చని, యాప్ ఉపయోగించుకోని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తిరువూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శావల దేవదత్ అన్నారు. గంపలగూడెం మండలం తోటమూలలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ ఇన్చార్జీలు వారి కేటాయించిన బూత్ నందు మాత్రమే పని చేయాలన్నారు. పనిచేయని క్లస్టర్ యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ మార్చేస్తామని తెలిపారు. ఆయనతో పాటు తిరువూరు ఎమ్మెల్యే నల్లగట్ల స్వామి దాసు, ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షగా టిడ్కో ఇళ్ళు

### ప్రభుత్వ మొండి వైఖరిపై టీడిపి నిరసన



విజయవాడ ధర్నా చౌక్ అలంకార్ సెంటర్‌లో గురువారం పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షుడు మాధవ ఆధ్వర్యంలో మొండి వైఖరిపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ ద్వారా గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ళు అందని ద్రాక్షగా మారిందని. పాదయాత్రలో ఒక్క రూపాయికే ఇల్లు ఇస్తానని మాటిచ్చిన సీఎం ఈరోజు 35000 రూపాయలు వసూలు చేస్తూ అర్హత కలిగిన పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నరాని, అదే విధంగా విద్యుత్ బిల్లుల షాకులు, నిరుద్యోగులకి జాబ్ క్యాలెండర్‌ను ప్రతి యేటా విడుదల చేస్తానని, అదే విధంగా యువతను, మహిళలను, వృద్ధులను, వితంతువులను, మరియు వికలాంగులను కూడా తన పాలనలో జగన్ మోసం చేసాడని అన్నాడు. జిల్లా కార్యదర్శి పైలా సతీష్ మాట్లాడుతూ ఈరోజు ఈ ముఖ్యమంత్రి పేదలకు అందుబాటులో ఉండే ప్రతి వస్తువుపై అధిక ధరలు మోపి పేదవాడి నడ్డి విరవడమే తన ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. పశ్చిమ నియోజకవర్గం తెలుగు యువత అధికార ప్రతినిధి పూజల శ్రీను మాట్లాడుతూ యువతను మోసం చేయడమే కాకుండా ప్రతి యేటా ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి ఒకరికే అమ్మఒడి పథకాన్ని అమలు పరుస్తూ తల్లులను మోసం చేశాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ తో పాటు మైనారిటీ నాయకులు తాజుద్దీన్,టీడిపి నాయకులు హనుమంతరావు, తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం నాయకులు కోసూరి నూకరాజు, తమ్మినశేఖర్, చిట్టూరి పవన్ కుమార్, రాంపిళ్ళనూరిబాబు, షేక్ కరీం, బెవం రవికుమార్, గూడేలరామ మణికంఠ, దిలీప్, మస్తాన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాల ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసిన ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



జీసీల రాజకీయ,ఆర్థిక ప్రాతినిధ్యం కల్పించిన పార్టీ తెలుగుదేశమే. జీసీలకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదే. జీసీల అభివృద్ధే ధ్యేయంగా పని చేసే నాయకుడు చంద్రబాబు నాయుడు.

– డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టిడిపి ఇంచార్జి

# భగీరథ మహార్షి జయంతి వేడుకలు



పవిత్ర గంగను భువికి తీసుకొచ్చి ప్రాణికోటి జీవనానికి కారణభూతుడైన భగీరథ మహర్షి ని తలచుకోవడం, అతని జయంతి కార్యక్ర మాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని టిడిపి బీసీ ఫెడరేషన్స్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. ఈ మేరకు టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దివి గంగను భవికి దించిన మహనీయుడి గురించి మనం ఎంత మాట్లాడినా తక్కువే అవుతుందన్నారు. అపర భగీరథుడని మనం నిత్యం కీర్తిస్తాం.
అటువంటి వ్యక్తి జయంతి కార్యక్రమాలు నిర్వహించుకోవడం ఆనంద దాయకం అన్నారు. కార్యక్రమంలో సగర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్య దర్శి సాదరబోయిన ఏడుకొండలు మాట్లాడు తూ సూర్యవంశ చక్రవర్తుల్లో చివరి చక్రవర్తి అయినటువంటి సగరుడు అశ్వమేగయాధం చేస్తూ, అశ్వాన్ని భూమిపై వదలగా ఎంత కాలానికీ రాదు. గుర్రాన్ని వెతికేందుకు వచ్చిన సగర పుత్రులు పాతాళ లోకానికి వెళ్లేందుకు భూమిని తవ్వడం మూలంగానే సగర కుల స్తులకు మట్టి తవ్వకం వృత్తిగా నిలిచింది. బొట నవేలిపై నిలబడి చేసిన ఘోర తపస్సు కారణంగా శివుడి కోసం తపస్సు చేసి పిత్ృ దేవతలకు విముక్తి కలిగించిన మహనీయుడు భగీరథుడు. అన్ని కష్టాలు అనుభవించి మరీ గంగను భువిపై నిలిపిన మహనీయుడు భగీర థుడు అని పేర్కొన్నారు. ప్రతి ఏటా భగీరథ జయంతి కార్యక్రమంలో పాల్గొంటూ సగరుల ను గౌరవించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.

## ఐటిడిపి సీటి అధ్యక్షులుగా సుధాకర్ రాజ్ : కోటంరెడ్డి





ఐటిడిపి సిటీ అధ్యక్షులుగా సుధాకర్ రాజ్ అభినందనలు తెలిపిన ఇంచార్జ్ కోటంరెడ్డి ఐటిడిపి సిటీ అధ్యక్షులుగా సుధాకర్ రాజ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. సుధాకర్ రాజును సిటీ ఇంచార్జ్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అభినందించారు. పార్టీ బలోపేతం కోసం సుధాకర్ రాజు విశేషంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. యువతను, పార్టీలో ఉన్న నేతల్ని కలుపుకుని పోయి.. టిడిపి అధికారంలోకి వచ్చేందుకు కృషి చెయ్యాలని కోటంరెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు.

## షాది మంజిల్ విషయమై డిఎస్పీని కలిసిన సాబీర్ ఖాన్



తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకుల ఆధ్వర్యం లో నెల్లూరు విజిలెన్స్ డిపార్ట్మెంట్ డిఎస్పీకి కోటమిట్ట షాది మంజిల్ బుకింగ్ పై జరుగు తున్న స్కాం విషయంలో కలవడం జరిగింది. విషయం కోటమిట్టలో ఉన్న షాదీ మంజీల్ బుకింగ్ కార్పోరేషన్‌కు సంబంధం లేకుండా డబ్బులు వసూలు చేసిన దానిపై విజిలెన్స్ ఎంక్వయిరీ చేయమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్ల మెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు జాఫర్ షరీఫ్ ఆసిఫ్ పాషా మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పురపాలక శాఖ మంత్రిగా పొంగూరు నారాయణ నెల్లూరు నగర మేయ ర్‌గా అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో అక్కడ ఉన్న టువంటి పాత షాది మంజిల్ తొలగించి 8 కోట్ల నూతన షాదిమంజిల్ నిర్మాణం కొరకు నెల్లూరు నగర కార్పొరేషన్ ద్వారా నిర్ణయించి పనులు ప్రారంభించడం జరిగింది.

## 2024లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం : మన్నవ



2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజల్లో టీడీపీ పట్ల రోజు రోజుకు ఆదరణ పెరుగు తోందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమనియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానిం చారు. గురువారం తాడికొండ నియోజకవర్గంలో పార్టీ అధినేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో బహిరంగ సభకు కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీ లించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనపై ప్రజలు విసిగిపోయా రని తాజాగా అనంతపురం పర్యటన ముగించుకుని తాడేపల్లి బయలుదేరిన జగన్ కాన్వాయ్‌ను రైతులు, మహిళలు అడ్డుకోవడం ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమన్నారు.

## మలిదేవి మీద పోలంరెడ్డి దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్



బుచ్చిరెడ్డి పాలెం మునిసిపాలిటీ పరిధిలో మరో సెల్ఫీ ఛాలెంజ్ చేసిన కోవూరు నియోకవర్గం టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మలిదేవి బ్రిడ్జి వద్ద గత ప్రభుత్వంలో పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శాసనసభ్యుడిగా నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రైతుల సంక్షేమం కోసం 83.41 కోట్ల నిధులతో మలిధేవి ఆధునీకరణ పనులు కోసం 2019 మార్చి లో అనుమతులు ఇస్తే శాసనసభ్యుడిగా పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శిలాఫలకం కూడా వేసినారు టెండర్ ప్రక్రియలో ఉండగా మారిన ప్రభుత్వం దాన్ని సరి చేస్తూ మరో టెండర్ పిలిచి పనులు ప్రారంభించమని ఆదేశాలు చేశారు అది చూసి మేము కూడా సంతోషం వ్యక్తం చేశాం ఒక్క పని అయినా జరుగుతుంది రైతులకు మేలు జరుగుతుంది అని కానీ నాలుగేళ్ల కాలంలో కనీసం 20 శాతం పని కూడా చేయలేక పోవడం మీ అసమర్ధతను తెలియచేస్తోంది అని ప్రశ్నించారు. రైతుల గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడే ప్రసన్న కుమార్ రెడ్డి నాలుగేళ్ల కాలంలో మలిదేవి పూర్తి చేయలేని వారు పెన్నానది లో కాజ్ వే ఎలా పూర్తి చేస్తారో చూడాలని ఎద్దేవా చేశారు. అసలు ఎంత శాతం పనులు చేశారు ఎన్ని బిల్లులు చేసుకున్నారు ఎంత కమీషన్ ఇచ్చారు అనేది ప్రజల్లో ఉన్న అనేక అనుమానాలకు సమాధానం చెప్పే దమ్ము ప్రసన్న కుమార్ రెడ్డి కి ఉందా అని ఛాలెంజ్ చేశారు.

## బీసీలను ఆర్థికంగా అభివృద్ధి చేసింది టిడిపినే : చదలవాడ



బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా, అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సత్తెనపల్లిలో "ఇదేం ఖర్మ బీసీలకు" కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధర్భంగా చదలవాడ మాట్లాడుతూ బీసీలంతా పార్టీ కోసం కష్టపడాలి.మనం కష్టపడి పార్టీ గెలిపించుకున్న రోజు మనకు విలువ ఉంటుందన్నారు.ప్రతి వాడ,ప్రతి గ్రామంలో మనం కులాలకు అతీతంగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. బీసీలకు టీడీపీ హయాంలో జరిగిన మేలు,జగన్ రెడ్డి పాలనలో జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరచాలిన్నారు.

## అమీర్‌బాబు ఆస్తులను అక్రమంగా కూల్చడం దుర్మార్గం : నేట్లపల్లి శివరామ్



రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రతిపక్ష ముస్లిం నేతల ఆస్తులు ధ్వంసం చేయడం వారిపై భౌతిక దాడులు చేస్తున్నా రని మసీదు తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరామ్, జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ బాషా మాట్లాడుతు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తెదేపా ముస్లిం నేతలపైన కక్షపూరితంగా,దుర్మార్గంగా వ్యవహరిస్తున్నార ని చెప్పేందు ఉదాహరణగా రాష్ట్ర మైనార్టీ, ఉప ముఖ్యమంత్రి ఆంజద్ బాషా కడప నగరంలో చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తూ నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న కడప నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ అమీర్ బాబు ఆస్తులపైన కుట్రపూరితంగా రహంతీయ ఫంక్షన్ హాల్ ప్రహరీ గోడను రెవిన్యూ అధికారులు కూల్చడం జరిగిందని దీన్ని ప్రజల పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/

యువగళం పాదయాత్ర వైసీపీ ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజలపై కమీషనర్ వెటకారం తగదు. తెలుగుదేశం హయాంలోనే నంద్యాల అభివృద్ధి.
- భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే



## పెనుకొండలో ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమం






రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు ఆదేశాల మేరకు బికె. పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండ టిడిపి కార్యాలయం నందు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులకు. ప్రధాన కార్యదర్శులకు. క్లస్టర్ ఇంచార్జ్ లకు.యూనిట్ ఇంచార్జ్ లకు. బూత్ ఇంచార్జ్ లకు. పంచాయతీ. వార్డు అధ్యక్షులకు ఆర్‌టిఎస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . పార్థసారథి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలందరు కష్ట పడి టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలు హౌస్ మేపింగ్. ఇదేం కర్మ మన రాష్ట్రానికి. ఓటర్ వెరిఫికేషన్. సభ్యత్వ నమోదు.టెలిగ్రామ్ బాట్ ఇంస్టాల్ .పలు కార్యక్రమాలలో రాష్ట్రంలోనే పెనుకొండ నియోజకవర్గం నెంబర్ వన్ గా ఉండాలని అదేవిధంగా అన్ని కార్యక్రమాలను వేగవంతం చేయాలిని కోరారు.

## టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి ముందు ఎమ్మెల్యే శిల్పా సెల్ఫీ దిగాలని భూమా ఛాలెంజ్



నంద్యాలలోని మెడికల్ కళాశాల వద్ద నారా లోకేష్ సెల్ఫీ దిగడం కాదు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి ముందు ఎమ్మెల్యే శిల్పా సెల్ఫీ దిగాలని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఛాలెంజ్ విసిరారు. నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రతో వైసీపీ ఎమ్మెల్యేల గుండెల్లో రైతులు పరగేడుతున్నాయని అన్నారు.భూమా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో నంద్యాల అభివృద్ధిపై శిల్పా కు ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసిపి ఎమ్మెల్యే ల గుండెల్లో రైళ్లు పరుగెడుతూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా పెట్టిన ప్రెస్ మీట్లో నారా లోకేష్ నంద్యాల మెడికల్ కళాశాల వద్ద సెల్ఫీ దిగాలని చెప్పడం కాదు టిడిపి హయాంలో జరిగిన ప్రాంతాల్లో శిల్పా సెల్ఫీ దిగాలని సూచించారు. నంద్యాలలో టిడిపి హయాంలో రోడ్డు వైడనింగ్.అమృత్ స్కీమ్. నందమూరి బ్రిడ్జ్. పాల్ టెక్నిక్ కళాశాల భవనం. మోడల్ స్కూల్.మెడికల్ కళాశాల డెవలప్ మెంట్ స్థలం కోసం 5 కోట్లు టిడిపి హయాంలో జరిగాయని చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని అన్నారు.పేదల కడుపులు నింపే అన్నా క్యాంటీన్లు ఓర్వలేక మూయించిన ఘనత వైసీపీకే దక్కుతుందని అన్నారు. భూమా వారధి. సలీమ్ నగర్ బ్రిడ్జి లు భూమా నాగిరెడ్డి హయాంలోనే మొదలయ్యాయని గుర్తుచేశారు. పట్టణంలో 42 కోట్లతో సీసీ రోడ్లు వేసిన ఘనత టిడిపిదే అన్నారు.అప్పట్లో మిగిలిన నిధులతోనే రోడ్లు వేస్తున్నారని అన్నారు.మెడికల్ కళాశాల రాకుండా కోర్టుకు ఎవరు పోయారో నిరూపించాలని డిమాండ్ చేశారు. సర్వే చేసింది నంద్యాలకు చెందిన సర్వేయర్లు. రెవెన్యూ. జాయింట్ కలెక్టర్ ఆధ్వరంలో జరిగిందా నేషనల్ హైవే వారు చేశారో రైతులకు చెప్పాలని అన్నారు. భూమా నాగిరెడ్డి హయాంలోనే 40 అడుగుల సీసీ రోడ్డు వేశారని అన్నారు. ప్రభుత్వానికి మరో చోట రోడ్డు వేయడానికి డబ్బు చెట్లకు కాసిందా అన్నారు. మీ భూముల ధరలు పెరగడానికి రైతుల కడుపులు కొట్టే విధంగా రాజకీయం చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాలలో అభివృద్ధి ఎవరు చేశారో ప్రజల ముందు తేల్చుకుందామా అని శిల్పా కు ఛాలెంజ్ విసిరారు.ఈ సమావేశంలో కౌన్సిలర్లు పిచ్చుక నాగార్జున.మహబూబ్ వలి. సర్దార్ పాల్గొన్నారు.



జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె పార్థసారథి అన్నా ఆదేశాల మేరకు గ్రామ నాయకులు మాజీ డీలర్ రామంజినప్ప. హనుమంతప్ప మరియు సుబ్బప్ప. కార్యకర్తలు ముత్యాలప్ప రామంజి మరియు కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరించడం జరిగింది.



1వార్డు నుండి కార్తీక్ యూత్ టీమ్‌ని మన నియోజకవర్గం ఇంచార్జి టీజీ భరత్ వర్గం లోకి నా ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ లోకి జాయిన్ చేయడం జరిగింది అలాగే బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన వారుని కూడా జాయిన్ చేయడం జరిగింది. నేటి యూవత యాక్టివ్‌గా వర్క్ చేసి రాష్ట్రంలో అభివృద్ధి తెచ్చుకోవాలి అని వారు సూచించారు. అలాగే బ్రాహ్మణులూ కూడా టీజీ భరత్ ఎమ్మెల్యేగా కావాలి అని కోరుకోవడం జరిగింది. మారుతి శర్మ కర్నూల్ పార్లమెంట్ సెక్రటరీ మరియు బ్రాహ్మణ సంఘం మహిళా అధ్యక్షురాలు.

## జమ్మలమడుగులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



జమ్మలమడుగు మున్సిపాలిటి పరిధిలోని కన్నెలూరు ( బూత్ నెంబర్-93,94,95 లలో ), పెద్దమ్మ గుడిలో, ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఇదేం ఖర్మ -మన రాష్ట్రానికి కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్నెలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు నవనీష్ రెడ్డి.నాగేశ్వర్ రెడ్డి. నరేంద్ర నాథ్ రెడ్డి.జంకా కుల్లాయప్ప. జంకా నరేంద్ర. శివారెడ్డి. చింతల ముని స్వామి. బెల్లంకొండు బాషా.కొండయ్య దాడిశెట్టి శ్రీను. ప్రశాంత్.యోహాను.జగ్గయ్య ఋషి. కిషోర్. సురేష్. చంటి.జింకల భాష.రాజేష్. సుబ్బన్న. ఓబులేసు. పురుషోత్తం. పీటర్. ఓబులేసు.చిన్ని రెడ్డి.చిన్నోడు దేవరాజు. రాష్ట్ర కార్యదర్శి జాంబపురం రమణారెడ్డి. జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.



నందికొట్కూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి. టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి.ఆర్‌టిఎస్ ఉపయోగాలు. విధానాల గురించి ఆర్‌టిఎస్ ట్రైనర్‌లు వివరించడం జరిగింది.



రాష్ట్ర అధ్యక్షులు అచ్చెం నాయుడు. తిరుపతి ఇంచార్జీ సుగుణమ్మ ఆదేశాల మేరకు తిరుపతి నియోజకవర్గ క్లస్టర్ 2 ఇంచార్జీ శ్రీనివాస్ అధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం 5వ డివిజన్ కొర్లగుంటలో జరిగింది. ఇందులో వార్డ్ ప్రెసిడెంట్ వార్డ్ మెంబర్ లు పాల్గొనడం జరిగింది.

## సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌దే



డోన్ పట్టణంలో 26వ వార్డు నందు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం" టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి. రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు అన్నం పెట్టే "అన్నా క్యాంటీన్" లను సైతం వైసిపి తొలగించారు. అదేవిధంగా సంక్రాంతి కానుక. రంజాన్ తోఫా . క్రిస్మస్ కానుక లాంటి పేదలకు ఉపయోగపడే పథకాలను తొలగించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్. డోన్ పట్టణ కమిటీ నాయకులు పాలరాజు. డోన్ నియోజకవర్గ బిసి కమిటీ నాయకులు రంగయ్య గౌడ్. కరివేపాకు శ్రీరాములు. మునిస్వామి. జయరాముడు. అడ్వకేట్ కవీశ్వరుడు. తెలుగుయువత కమిటీ నాయకులు శంకర్ గౌడ్. పుల్లయ్య గౌడ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి. మీ జిల్లా. నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



గిట్టుబాటు ధర కల్పిస్తానని చెప్పి జగన్ అధికారంలోకి వచ్చి మోసం చేశారు.
రైతులు పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికే యువగళం ప్రారంభించాను.
రాబోయే చంద్రన్న ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని హామీ ఇస్తున్నాను.
- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన జగన్

హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఛార్జీలు పెంచలేదని, వసతి దీవెన పేరుతో మళ్లీ బటన్ నొక్కుడు కార్యక్రమం చేపట్టి ప్రజల్ని మోసం చేశారని శ్రీకాకుళం పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బలగ ప్రహర్ష ఆరోపించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థను, విద్యార్థుల భవిష్యత్తును సర్వ నాశనం చేశారని, టీడీపీ హయాంలో విద్యార్థులకు ఇచ్చిన డైట్ ఛార్జెస్, కాస్మొటిక్ ఛార్జీలను తీసేసి వసతి దీవెన పేరుతో కొత్తగా ఇస్తున్నట్లు పేరు మార్చి ప్రచారం చేసుకుంటున్నారన్నారు. టీడీపీ హయాంలో పేద విద్యార్థులకు పీజీ, డిగ్రీలు చదివించామని, పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ లేకుండా చేసింది ఈ జగన్ మోహన్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. పేద విద్యార్థులు కేవలం డిగ్రీకే పరిమితమవ్వాలా? మీ బతుకులింతే, మీరు డిగ్రీ వరకు మాత్రమే చదవండని జగన్



పేద విద్యార్థులకు ఆంక్షలు విధించినట్లుందని ఆరోపించారు. టీడీపీ హయాంలో 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇచ్చామని, నేడు కేవలం తొమ్మిదిన్నర లక్షల మందికి మాత్రమే ఫీజురీయంబర్స్‌మెంట్ ఇస్తున్నారని, ఇది చాలా అన్యాయమని వాపోయారు. దాదాపు ఆరున్నర లక్షల మంది విద్యార్థులు జగన్ దృష్టిలో కోటీశ్వరులైపోయారా? లేక రాష్ట్రం వదలి వెళ్లిపోయారా? ఈ ఆరున్నర లక్షల మంది విద్యార్థులు ఎక్కడికి వెళ్లారో జగన్ సమాధానం చెప్పాలన్నారు. ఎయిడెడ్ స్కూళ్లను మూత వేయించారని, మెర్జింగ్ పేరుతో దాదాపు 11 వేల స్కూళ్లు ఈ రాష్ట్రంలో మూతపడ్డాయన్నారు. చంద్రబాబు హయాంలో 7 మెగా డీఎస్సీలు నిర్వహించామని, ఒక లక్షా 50 వేల మంది టీచర్లకు పోస్టింగ్‌లు ఇచ్చామని, గడచిన నాలుగు సంవత్సరాల్లో ఒక్క డిఎస్సీనైనా పెట్టారా? అని ప్రశ్నించారు.

10 లక్షల నుంచి 20 లక్షల రూపాయల వరకు విదేశాల్లో చదువుకోవడానికి ఎంతమంది పెట్టుకున్నా అందరికీ పంపామన్నారు.

ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ జనరల్ సెక్రెటరీ గుర్రాల సుమంత్, వైస్ ప్రెసిడెంట్ జమ్ము సంతోష్ కుమార్ , కమిటీ సభ్యులు నరసింహనాయుడు వరుణ్, కొయ్యన సంతోష్ , గొద్దు సాయి, సిహెచ్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను రాజకీయంగా ఫుల్‌స్టాప్ పెట్టాలి: దారపనేని



సత్యసాయి జిల్లా, కొత్తచెరువు మండలం కేంద్రంలో టీడీపీ నాయకుడు గురువారం జగన్ మీద ఆవేదన వ్యక్తం చేసారు. తప్పుడు హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఈ జగన్మోహన్ రెడ్డికి శాశ్వతంగా రాజకీయపరంగా ఫుల్ స్టాప్ పెట్టాలని టిడిపి యువ నాయకుడు దారపనేని ఉపేంద్ర ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం ద్వారా అందిన పథకాలకి ఇంటింటికి బుక్లెట్ ఎలా ఇచ్చిందో అదేవిధంగా ప్రజల్లో ఒక బుక్లెట్ పెట్టి ప్రజల నుంచి గవర్నమెంట్ అమౌంట్ ఎంత నోట్ చేయాలని కరెంట్ బిల్లు చెత్త పన్ను చెత్త బ్రాండ్ గ్యాస్ ధరలు ద్వారా ప్రభుత్వానికి ఎంత అమౌంట్ చేసామని రాయాలని గవర్నమెంట్ పథకాల ద్వారా మన ఇంటికి వచ్చిన లెక్కలకే బుక్ లెట్ ఇచ్చిన విధంగా మీరు కూడా ఒక పుస్తకం పెట్టి ప్రభుత్వానికి కట్టిన లెక్కలు రాయండి ఇంటి పనిలో, చెత్త పన్ను, పెరిగిన కరెంటు బిల్లులో, బస్సు చార్జీలు, మద్యం ధరలు, నిత్యవసర సరుకులు మీరు కూడా బుక్ పెట్టి రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు దారప నేని ఉపేంద్ర మరియు ఐ టిడిపి అధికార ప్రతినిధి కిలారి శ్రీనాథ్ పాల్గొనడం జరిగింది.

## రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించండి



వెదురుకుప్పం మండలం జక్కిదోన పంచాయతీ , జక్కిదోన గ్రామంలో 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు లోకనాథరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి పి. మోహన మురళి ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి స్థానిక క్లస్టర్ ఇంచార్జి పి. మోహన్ మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస రాజ్యాన్ని ప్రజలు చూస్తున్నారన్నారు. ఈ రాక్షస పాలన పోవాలంటే రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు.

## తాడిపత్రి మునిసిపల్ ఆఫీసులో నాలుగో రోజు జేసీ దీక్ష



అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో సోమవారం నుంచి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి. నిరసనకు దిగారు. ఆయన చేపట్టిన దీక్ష 4వ రోజుకి చేరుకుంది. ప్రజా సమస్యలను పరిష్కరించాలని టీడీపీ కౌన్సిలర్స్‌తో దీక్ష చేస్తున్నారు జేసీ. ఉన్నతాధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించాలని జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. పోలీసుల తీరును, కమిషనర్ అక్రమాలను నిరసిస్తూ ప్రభాకర్ రెడ్డి మునిసిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని రోడ్డుపైనే దీక్షకు దిగారు. రోడ్డుపైనే స్నానం చేశారు. అనంతరం కౌన్సిలర్లతో కలిసి నిరసన కొనసాగించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న మునిసిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి వెళ్లేదిలేదని జెసి ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో దీక్ష చేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున చేరుకున్నారు. ఆయన నిరసన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తాడిపత్రి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా నిర్లక్ష్య ధోరణి వ్యతిరేకంగా సోమవారం నుంచి టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు వంట వార్పు కార్యక్రమం చేపట్టారు జేసీ ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని నిద్రిస్తున్నారు.

## ఉట్లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



రంపచోడవరం మండలం, ఉట్ల గ్రామ పంచాయితీ లో మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు అధ్వర్యంలో గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి రచ్చబండ నిర్వహించారు. అనంతరం వైఎస్సార్సీపీ పార్టీ నుండి చవలం భద్రం దొరని పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఇదేం కర్మ కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ వైసిపి అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ఎస్. టి సెల్ అధ్యక్షులు కారం సింహాచలం, అరకు పార్లమెంట్ బీసీ సెల్ నాయకులు దిడ్డీ జనార్ధన్, మండల కమిటీ సభ్యులు మచ్చ అబ్బులు, సర్పంచ్ ముర్రం లక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు సోడి సోమన్నదొర, మాజీ సర్పంచ్ పండా వెంకన్న దొర, యూనిట్ ఇంఛార్జి ప్రసాద్, మాజీ సర్పంచ్ సోడి లక్ష్మి, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి చవలం వెంకన్న దొర, టిడిపి సీనియర్ నాయకులు మడకం నర్సిమూర్తి, బాబ్జీ, వార్డ్ మెంబర్ కోసు నాగన్న దొర, మడకం రవి, పండా గంగ భవాని, పూసం సుబ్బాయమ్మ, కారం వెంకటేశ్వర్లు మహిళలు తదితరులుపాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం



రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టాక అభివృద్ధి శూన్యం అని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు. గురువారం అల్లవరం మండలంలోని మొగళ్ళమూరులో నిర్వహించిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు వివరించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## ఉపాధ్యాయులను వేధించడం మానరా?

రాష్ట్రంలో విద్యారంగం పైన, ఉపాధ్యాయుల పైన ఆకస్మిక, అప్రకటిత యుద్ధం చేస్తున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తన విధానాన్ని తప్పకుండా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యపై ఆయన చేస్తున్న విష ప్రచారానికి అడ్డుకట్ట వేయకపోతే ఉపాధ్యాయ లోకమంతా మరింత నిర్వీర్యం అయిపోయే ప్రమాదం ఉంది. విద్యా వ్యవస్థ అంతా సజావుగా సాగుతుందని చెప్పలేము, కానీ అంత విస్తృతమైన వ్యవస్థలో లోపాలు ఉండడం సహజమే. టీచర్లను అప్రతిష్ట చేసే బదులు ముందుగా వ్యవస్థలోని లోపాలను ముందుగా సరిదిద్ది ఆ తర్వాత కూడా బాధ్యతలు సక్రమంగా నిర్వహించకపోతే ఉపాధ్యాయులను నిందించవచ్చు, అలా కాకుండా అనవసరంగా ప్రతిదానికి టీచర్లనే ఆడిపోసుకుంటే ఎంతో పటిష్టంగా ఉండే ఉపాధ్యాయ సంఘాలు ఎదురు తిరిగితే పరిస్థితి ఎలా ఉంటుందో ఆ ప్రిన్సిపల్ సెక్రెటరీ గమనిస్తే బాగుంటుంది. ఇప్పటివరకు 50 ప్రభుత్వ యాప్‌లతో ఉపాధ్యాయులను వేధిస్తూ వాటిని ఆయుధంగా ప్రయోగిస్తూ విలువైన బోధనా సమయాన్ని కాలరాస్తూ ఒక పథకం ప్రకారం వైసీపీ సర్కార్ ప్రభుత్వ విద్యారంగాన్ని నవ్వులు పాలు చేస్తోంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు చదువులు చెప్పడం లేదన్న అభిప్రాయంతో మీరు కలిసి ముందుకు సాగటం ప్రోత్సహించదగ్గ విషయం కానే కాదు ప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఉండగా కూడా పలు వివాదాలకు కారకుడైన ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉపాధ్యాయ సంఘాల పట్ల అనుసరిస్తున్న వైఖరి పెద్దల దృష్టి కూడా వెళ్ళింది అయినా విద్యాశాఖ మంత్రి ఆయనకు వత్తాసు పలకటం దురదృష్టకరమే కాకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇంకా అవమానించినట్టు భావించవలసి వస్తోంది. ప్రభుత్వ అండతో మరింత రెచ్చిపోవాలని భావిస్తున్న ఆ ప్రిన్సిపల్ సెక్రటరీ తన వైఖరిని అదే విధంగా కొనసాగిస్తే ఉపాధ్యాయులు చూస్తూ ఊరుకోరు కదా. అధికారులు పర్యవేక్షణకు వేదిక పాఠశాల కార్యాలయం. అటువంటిది వీధులు, నివాస ప్రాంతాలలో పంచాయతీలో పెట్టి నలుగురు ముందు గురువులును అవమానిస్తే పరిస్థితి వేరే విధంగా ఉంటుంది అన్న సత్యాన్ని పాలకులు ముందుగా గ్రహించాలి. విద్యాశాఖలో ప్రభుత్వపరంగా ఉన్న లోటుపాట్లను ఏ కరువు పట్టడం మొదలుపెడితే సమాజం ప్రభుత్వ పెద్దలను చీదరించుకునే పరిస్థితి వస్తుంది. మంత్రులు అధికారులు తమ భత్యాల విషయాల్లో ఏదో పొదుపు పాటిస్తున్నట్టు పదేపదే టీచర్లకు లక్షల జీతాలు ఇస్తున్నామని చెప్పడం కూడా పద్ధతి కాదనే చెప్పాలి. వైసిపి సర్కార్ 2018 నుంచి ఇప్పటివరకు ఒక డి ఏ కూడా ఇవ్వలేదు. అయినా టీచర్లు తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూనే ఉన్నారు. డి ఏ అంటే ఎప్పుడు ఇవ్వాలి, ఎందుకోసం ఇవ్వాలన్న అర్థం ప్రభుత్వ అధికారులకు కూడా తెలిసినట్లు లేదు. పిఆర్సి అంటే వేతనాలలో కోత విధించడ మన్న ప్రభుత్వ నిర్వచనాన్ని చూస్తే వారికి సలహాలు ఇస్తున్న పెద్దలు ఎవరూ ముందుగా ఆత్మ విమర్శన చేసుకోవాల్సిన అవసరం ఉంది. కీలకమైన మంత్రిత్వ శాఖ మంత్రి అయ్యుండి సమస్యల పట్ల బాధ్యతగా ఉండవలసిన వ్యక్తి కూడా బాధ్యతా రహితంగా పొరపాటు చేస్తున్న వారిని వెనకేసుకు రావడం, అధికారులను ఉపాధ్యాయులను విభజించి మాట్లాడటం మానుకుంటే బాగుంటుంది.

# జగన్, పెద్దల్ని గౌరవించడం నేర్చుకోండి: వర్ల రామయ్య

తల్లిదండ్రుల్ని గౌరవించలేనివాడు సమాజాన్ని గౌరవించలేడని, వ్యక్తి ప్రవర్తన, వ్యవహారశైలి అతనితల్లిదండ్రుల పెంపకాన్ని స్ఫురింపచేస్తుందని. 50 సంవత్సరాల వయసున్న జగన్ నడుము కొబ్బరికాయ కొట్టడానికి వంగలేదు.. 73 ఏళ్లవాడైన చంద్రబాబు నాయుడు కాలువతూముని ఎవరిసహాయం లేకుండా ఎగిరిదాటారని, వీరిద్దరిలో ఎవరు వృద్ధులో ప్రజలే చెప్పాలని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య ఎద్దేవా చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు "వంగి కొబ్బరికాయ కొట్టలేని వాడు వృద్ధుడా... కాలువపై ఉన్న నీటితూముని ఎగిరిదూకిన వ్యక్తి వృద్ధుడా? రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేని జగనే అసలైన వృద్ధుడు. పెద్దల్ని గౌరవించలేని ముఖ్యమంత్రి వృద్ధుడా...చిన్నాపెద్దా అందరినీ సమభావంతో చూసే చంద్ర బాబునాయుడు వృద్ధుడా? జగన్ సరిగా కదల్లేడు కాబట్టే ప్రజల్లోకి వెళ్లడంలేదు. చంద్రబాబు నిత్యయవ్వనుడు కాబట్టే నిత్యం జనంలో తిరుగుతున్నారు. జగన్ వంగలేడని, రాయిపైకెత్తి కొబ్బరికాయ కొట్టించారు. అలానే ఆయనకు జ్వరం వచ్చిందని తిరుమల వేంక టేశ్వరస్వామిని ఆయన వద్దకు తీసుకెళ్తారా? కొంతమంది యువకులు పుట్టుకతో వృద్ధులు అన్న శ్రీశ్రీగారు వ్యాఖ్యలు ముఖ్య మంత్రికి అతికినట్టు సరిపోతాయి. తన తండ్రి ముఖ్య మంత్రిగా ఉండగా, జగన్‌ని బెంగుళూరులో ఎందుకుంచారో జగనే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి గురించి ప్రజలకు వివరిస్తున్నాను తప్ప, ఎక్కడా ఆయన్ని కించపరచాలి అన్నది నా ఉద్దేశంకాదు. జగన్ ఆలోచనలు గమనిస్తే, అయన్ని తన తల్లిదండ్రు లు సరిగా పెంచలేదేమో అని అనిపిస్తోందని అన్నారు. జగన్ తండ్రి అయిన రాజశేఖర్ రెడ్డి, తనకుమారుడు హైదరాబాద్‌లో ఉండటానికి ఒప్పుకోలేదు. కాబట్టే బెంగుళూరులో ఉంచారు. తన తండ్రి జగన్ బెంగుళూరులో ఎందుకుంచారో ఆయనేచెప్పాలి. పవిత్రమైన జగన్ పాదం హైదరాబాద్‌లో పెడితే, ఆ నగరానికి మేలుజరుగుతుందని వద్దన్నారా? జగన్ హైదరాబాద్‌లో తనతో ఉండటానికి దివంగత రాజశేఖర్ రెడ్డి ఇష్టపడేవారు కాదని గౌరవ పెద్దలు, మాజీముఖ్యమంత్రి రోశయ్య చెప్పారు. రోశయ్య మాట్లాడిన దానికి సంబంధించిన వీడియో ఉంది. చంద్రబాబుగారు అర్ధరాత్రి 1గంట వరకు పనిచేస్తారు. జగన్ రాత్రి 8.30 నిమిషాలకే కొట్టుకట్టేస్తారని ఆయన పార్టీ వారు అంటున్నారు. మీ పనితీరు.. మీ నడవడిక.. మీ ఆలోచనలే మీరెంతటి వృద్ధులో చెప్పకనే చెబుతున్నాయి ముఖ్యమంత్రి. ఒకమనిషి ప్రవర్తన, నడత, నడవడికే అతను ఎలాంటివాడో చెబుతుందనే సత్యం ఇంత వయసొచ్చిన మీకు తెలియదా జగన్ అని ప్రశ్నించారు. హెలికాప్టర్ ప్రమాదంలో మీ తండ్రి చనిపోయినప్పుడు మీరు సంతకాల సేకరణలో బిజీగా ఉన్న విషయం మర్చిపోయారా ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. మీతోసమానంగా వేదికపై కూర్చున్నదన్న దుగ్ధతో మీతల్లిని పార్టీ గౌరవాధ్యక్షురాలి పదవి నుంచి తప్పించింది మీరుకాదా అని ప్రశ్నించారు. హెలికాప్టర్ ప్రమాదంలో మీతండ్రి చనిపోయినప్పుడు మీకంట్లో చుక్కనీరు లేదు జగన్. మీ తండ్రి శరీరభాగాల్ని మూటకట్టి తీసుకొస్తే, మీరు ఆ మూటవైపుకూడా చూడకుండా, తెల్లకాగితంపై ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించే పనిలో బిజీ బిజీగాఉన్నారు. ఆనాడు మీరు చేసింది మీకు గుర్తుందా జగన్ . మీతల్లి విజయమ్మని మీపార్టీ గౌరవాధ్యక్షురాలిగా నియమించారు. మీతల్లి మీతో పాటుసమానంగా మీపక్కన కుర్చీలో కూర్చుందన్న దుగ్ధతో ఆమెను పార్టీపదవినుంచి తప్పించింది మీరుకాదా? మీచర్యతో కన్నతల్లినికూడా గౌరవించలేని కుసంస్కారి జగన్ అని మీపార్టీ వారే అనుకున్నారు. మీ తల్లి జన్మదినం నాడు ఆమెకు ఉదయాన్నే శుభాకాంక్షలు చెప్పకుండా, ఎవరో పక్కింటివారికి పెట్టినట్టు సాయంత్రం శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ పెట్టిన మీరు, చంద్రబాబుని ముసలోడు అంటారా అని ప్రశ్నించారు. మీచెల్లి చంచల్ గూడజైల్లో ఉంటే ఎందుకు పరామర్శించలేదు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. జగనన్న వదిలిన బాణాన్ని మీకు అధికారం అప్పగించడానికి ఆనాడు రాష్ట్రమంతా తిరిగిన మీ సొంతచెల్లి షర్మిల ఎక్కడున్నారు ముఖ్యమంత్రి? మీకు, మీచెల్లికి ఎన్నిగొడవలున్నా.. మీ చెల్లి అరెస్ట్ అయ్యి చంచల్ గూడ జైల్లో ఉంటే, ఆమెను మాటమాత్రంగా కూడా ఎందుకు పరామర్శించలేదు ముఖ్యమంత్రి అని ఆయన ప్రశ్నించారు. మీది హృదయమా..లేక పాషాణమా? (రాయి) నాకు తెలిసి ఏ అన్నయ్యా మీలా ప్రవర్తించి ఉండరు ముఖ్యమంత్రి ? అలాంటి మీరు చంద్రబాబుని ముసలివాడు అంటారా అని ప్రశ్నించారు. చంద్రబాబు పులికాదు... సింహం. ఆయన గర్జనకు భయపడే జగన్ నిరాశానిస్పృహల్లో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడు అని అన్నారు. 16నెలలు జైల్లో ఉన్నమీరు చంద్రబాబుని అంటారా ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు చంద్రబాబు ఎప్పుడైనా జైలుముఖం చూశారా? గూగుల్‌లో చంద్రబాబునాయుడు అనికొడితే హైదరాబాద్, సైబరాబాద్, అమరావతి అని వస్తుంది. అదే జగన్ అనికొడితే ఖైదీ నంబర్ 6093 అనివస్తుంది. అలాంటి మీరు చంద్రబాబుని అంటారా? చంద్రబాబు పులికాదు.. గర్జించేసింహం. ఆ గర్జనకు భయపడే జగన్ నిరాశా నిస్పృహల్లో ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు అని అన్నారు. వివేకాహత్యకేసు నుంచి నేటికీ తన తమ్ముడిని కాపాడుకోవడానికి ముఖ్యమంత్రి తాపత్రయ పడుతున్నారని ఆయన ప్రశ్నించారు. మీ బాబాయ్ చనిపోతే మీచెల్లి షర్మిల చనిపోయినవ్యక్తిపై నిందలు వేయకండి అని వేడుకున్నారు. ఆస్తులకోసం మా బాబాయ్‌ని



చంపలేదు. ఆయన ఎప్పుడో తన ఆస్తులన్నిం టినీ తనకుమార్తె డాక్టర్ సునీతపేరుతో రాసేశారు అని వాపోయింది. ఆమెలా మీరు ఎందుకు ఏనాడు అనలేకపోయారు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. ఆమె అన్నమాటలు మిమ్మ ల్ని ఉద్దేశించి అన్నవేనని అర్థమైందా మీకు అని ప్రశ్నించారు. బాబాయ్ హత్యకేసులో మీరు ఎన్నిజిమ్మిక్కులు చేశారు ముఖ్యమంత్రి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మీ తమ్ముడు అవినాశ్ రెడ్డిని కాపాడేందుకు, మీరు బయటపడేందుకు మీరుపడుతున్న తాపత్రయం. మీ గుండెదిటవు నిజంగా ప్రశంసనీయం ముఖ్యమంత్రి. మీ బాబాయ్ చనిపోయిన నాడు హైదరాబాద్ నుంచి ఆలస్యంగా, తీరు బడిగా ఘటనస్థలానికి వెళ్లిన మీరు, హత్యకేసు విచారణపై సీబీఐ విచారణకోరుతూ కోర్టులో పిటిషన్ వేశారు. తరువాత మరలాదా న్నెందుకు వెనక్కుతీసుకున్నారు? వివేకా హత్య కేసువిచారణలో మీ మరోబాబాయ్ భాస్కర్ రెడ్డిని సీబీఐ అరెస్ట్ చేసిన వెంటనే లాబీయిస్ట్ విజయ్ కుమార్‌ను రంగంలోకి దించారు. ఆనాడు మీరుపడిన తాపత్రయం ప్రజలు గమనిరారు ముఖ్యమంత్రిగారు? నేటికీ మీ తమ్ముడు అవినాశ్ రెడ్డిని రక్షించుకోవ డానికి మీరు పోరాడుతున్నారని ఆయన అన్నారు. తనకు పేపర్, టీవీ లేవని ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పడం ప్రజల్ని మోసగించడం కాదా? రాష్ట్రానికి, తమకు పట్టిన శనిని ఎప్పుడు వదిలించుకుందామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు. మీకు పేపర్, టీవీ లేవా ముఖ్యమంత్రి, ఎందుకిలా పచ్చి అబద్ధాలు చెబుతారు? సాక్షి పత్రికలో వాన్ పిక్ నిమ్మగడ్డ ప్రసాద్ రూ.830కోట్ల పెట్టుబడి పెట్టిన కేసులో మీరు ముద్దాయి కాదా జగన్ అని ప్రశ్నించారు. సాక్షి పత్రిక, టీవీ మీవి కావంటే సరిపోతుందా? మీకు ప్రజలు దిక్కా, మీరే రాష్ట్రానికి పట్టిన 5ఏళ్లశని. ఎప్పుడు వదిలించుకుందామా ఈ ఏలిననాటి శనిని అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారు ముఖ్యమంత్రి మీరు పేదవారా? ఎలా ముఖ్యమంత్రి? దేశంలోనే అత్యంతధనవంతుడైన ముఖ్యమంత్రిగా ఖ్యాతినార్జించిన మీరు పేదవారా అని ఆయన ప్రశ్నించారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



నాలుగేళ్లుగా రెండో విడత ఫీజులు ఎగవేత! మూడున్నరేళ్లుగా విదేశీవిద్యే లేదు. అసత్యాలు వల్లిస్తూ జనంచెవిలో పూలు. ల్యాప్ ట్యాప్‌లు ఇస్తామని మాట తప్పారు. విద్యార్థులు, తల్లిదండ్రులను పదే పదే జగన్ మోసం చేస్తున్నారు.

- దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# గుడివాడలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



గుడివాడలో దుర్మార్గుల అరాచకాలను అరికట్టడానికి, నియోజకవర్గ ప్రజలు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గుడివాడ 14వ వార్డు పంచవటి కాలనీ ఏరియాలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. టీడీపి శ్రేణులతో కలిసి రావి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జగన్‌కు ఒక్క అవకాశం ఇచ్చినందుకు ఇదేం కర్మ రా బాబు అని ప్రజలనుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా గుడివాడ, రాష్ట్రంలో పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నారా లోకేష్ పాదయాత్ర, చంద్రబాబు రోడ్ షోలకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటాన్ని చూసిన వైసిపి నేతల్లో వణుకు మొదలైందన్నారు. టీడీపి హయాంలో చేసిన అభివృద్ధి పనులకు రంగులు మార్చి తామేదో చేసినట్లు వైసిపి నేతలు డబ్బాలు కొట్టుకుంటున్నారని రావి ఎద్దేవా చేశారు. గుడివాడ, రాష్ట్రంలోని ప్రజలందరూ ఒక్కసారి ఆలోచన చేసి వైసిపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని రావి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, వాణిజ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, టీడీపి నేతలు ముల్లపూడి రమేష్ చౌదరి, సొంటి రామకృష్ణ, పంద్రాజు సాంబయ్య, గోవాడ శివ, షేక్ జానీ, మజ్జాడి నాగరాజు, తదితర నేతలు పాల్గొన్నారు.



"ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి "కార్యక్రమంలో భాగంగా కోటవురట్ల మండలం నీలిగుంట గ్రామంలో ఇంటింటికి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు వివరించారు వంగలపూడి అనిత, టీడీపి నాయకులు.

## పిడుగుపాటుకు గురై మృతి చెందిన వారికి పరిహారం ఇవ్వాలి



ఇటీవల వర్షాల సందర్భంగా ఏర్పడిన పిడుగు పాటు కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే పరిహారం ఇవ్వాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ డిమాండ్ చేసారు. అవనిగడ్డలో గురువారం ఆయన మాట్లాడుతూ పిడుగుపాటు వంటి వైపరీత్యాల కారణంగా ఓ కుటుంబం తన పెద్ద దిక్కును కోల్పోతే ఆ కుటుంబం ఒక్క సారిగా సంక్షోబంలో పడి పోతుందని వారి కుటుంబాలను ఆదుకోవటం ప్రభుత్వ విధి అని అన్నారు. పిడుగు పాటు కారణంగా జిల్లాలో వందల ఎకరాల్లో వరి కుప్పలు దగ్ధం అయ్యాయి అని తెలంగాణాలో అలాంటి రైతులను గుర్తించి వారికి పంట నష్ట పరిహారం ఇస్తోందని అక్కడి మాదిరిగా రాష్ట్రంలోనూ పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బుద్ధప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట తెలుగుదేశం నేతలు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం



శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం క్లస్టర్ 1లోఇదేమి కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తూరు గ్రామంలో జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు, జిల్లా అధ్యక్షులు బి. కె. పార్థసారథి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్చార్జ్ కె. నాగేంద్ర, గ్రామ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. జగన్ ప్రభుత్వంలో అన్ని రంగలను నిర్వీర్యం చేస్తుందని వాపోయారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. జగన్ అధికారంలో ముసుగులో చేస్తున్న మాఫియాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ డీలర్ రామంజినప్ప, హనుమంతప్ప, కార్యకర్తలు ముత్యాలప్ప, రామాంజి పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే



మంత్రాలయం నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో గోపాలపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ ను మాజీ ఎమ్మెల్యే సాలువతో ఘనంగా సత్కరించి స్వీట్స్ అందజేశారు. అనంతరం ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొని నడిచారు.

## మైదుకూరులో టీడీపీ ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం



మైదుకూరు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో గురువారం ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు టౌన్, చాపాడు, బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జి లు బూత్ ఇన్చార్జిలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చంద్రబాబు సిఎం చేయాలని పిలుపునిచ్చారు.

## టిడిపి ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం



ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూజివీడు పట్టణం, చాట్రాయి, ముసునూరు మండలాల ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్లు శావిలి సుభాష్ చంద్రబోస్ గారు, ఐటీడీపీ, మన టీడీపీ యాప్ గురించి రవి కొండపల్లి గారు, ఆర్టీఎస్ గురించి వాకా కళ్యాణ్ గారు ఓటర్ హౌస మ్యాపింగ్ గురించి శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ అండ్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్లు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

సూడాన్‌లో 3500 మంది భారతీయులు, 1000 మంది భారత సంతతి వ్యక్తులు చిక్కుకొని ఉండొచ్చు. ఇప్పటి వరకు 1700లకు పైగా భారతీయులు ఈ కల్లోలిత ప్రాంతం నుంచి బయటపడ్డారు. సూడాన్ నుంచి సౌదీ అరేబియా చేరుకున్న భారతీయులు ప్రత్యేక విమానంలో ఢిల్లీ చేరుకున్నారు. -వినయ్ మోహన్



# బస్తర్ డివిజన్‌లో హై అలెర్ట్!

దంతేవాడ ప్రాంతంలో నక్సల్స్ కోసం ముమ్మర గాలింపు

మృతులంతా డీఆర్‌జీకి చెందినవారే!

దంతేవాడ - నక్సల్స్ దాడితో బస్తర్ డివిజన్ హైఅలర్ట్ అయింది. నక్సలైట్లు అమర్చిన ఐఈడీలను గుర్తించేందుకు వాహనంలో వెళ్లేటప్పుడు, డి-మైనింగ్ కసరత్తులు చేస్తున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని భద్రతా బలగాలను అధికారులు హెచ్చరించారు. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో బుధవారం నక్సలైట్లు జరిపిన పేలుళ్లలో కనీసం పది మంది పోలీసు సిబ్బంది, ఒక డ్రైవర్ మరణించారు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్స్ ప్రభావిత బస్తర్ డివిజన్‌లోని మొత్తం ఏడు జిల్లాల్లో అప్రమత్తమైనట్లు పోలీసులు గురువారం తెలిపారు. బుధవారం దాడి తర్వాత నక్సలైట్లు అమర్చిన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీ)లను గుర్తించేందుకు వాహనంలో వెళ్లేటప్పుడు, డి-మైనింగ్ కసరత్తులు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని భద్రతా బలగాలను కోరినట్లు వారు తెలిపారు. దంతేవాడలో జరిగిన దాడి నేపథ్యంలో బస్తర్ ప్రాంతంలోని అన్ని జిల్లాల పోలీసు సూపరింటెండెంట్‌లకు హై అలర్ట్ జారీ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్‌రాజ్ పిటిఐకి తెలిపారు. కంకేర్, కొండగావ్, నారాయణపూర్,



బస్తర్, దంతేవాడ, సుక్మా, బీజాపూర్ అనే ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ ప్రాంతం. గతంలో భద్రతా దళాలపై అనేక ఘోరమైన దాడులను ఈ ప్రాంతం చూసింది. ముఖ్యంగా వేసవిలో తిరుగుబాటుదారులు వార్షిక 'వ్యూహాత్మక ప్రతిఘటన ప్రచారాన్ని' నిర్వహిస్తారు. (టీసీఓసీ), వారి ప్రమాదకర కార్యకలాపాలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భద్రతా బలగాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటాయి. వీరమరణం పొందిన జవాన్లకు గురువారం దంతెవాడలోని పోలీస్ లైన్స్‌లో ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్ నివాళు లర్పించారు. అనంతరం మృతుల భౌతికకాయాన్ని స్వస్థలాలకు తరలిస్తారు. బుధవారం మధ్యాహ్నం దంతెవాడలోని అరన్‌పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో భద్రతా సిబ్బందిని తీసుకెళ్తున్న కాన్వాయ్‌లో భాగమైన మల్టీ యుటిలిటీ వెహికల్ (ఎంయువి)ని నక్సల్స్ పేల్చివేయడంతో పదిమంది పోలీసు సిబ్బంది, ఒక పౌర డ్రైవర్ మరణించారు. 40 కిలోల పేలుడు పదార్థం ఉన్న ఐఈడీని ఉపయోగించి పేలుడు జరిగింది. స్పాట్ నుంచి విజువల్స్ పేలుడు జరిగిన ప్రదేశంలో దాదాపు 10 అడుగుల లోతులో రోడ్డుకు అడ్డంగా భారీ బిలం కనిపించింది. పేలుడు ధాటికి ఎంయూవీ పూర్తిగా ధ్వంసమైంది. గత రెండేళ్లలో రాష్ట్రంలో భద్రతా బలగాలపై నక్సలైట్లు జరిపిన అతిపెద్ద దాడి ఇదే. పేలుడు జరిగిన ప్రాంతం రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌కు 450 కిలోమీటర్ల దూరంలో ఉంది. మరణించిన భద్రతా సిబ్బంది డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ)కి చెందినవారు. మరణించిన 10 మంది సిబ్బందిలో ఎనిమిది మంది దంతెవాడ జిల్లా వాసులు కాగా, ఒక్కొక్కరు పొరుగున ఉన్న సుక్మా, బీజాపూర్ జిల్లాలకు చెందినవారు. వారిలో కొందరు నక్సలిజాన్ని విడిచిపెట్టి దళంలో చేరారు.

## చిరుత మరణంలో విషపూరిత దుర్వాసన



న్యూఢిల్లీ - మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో సోమవారం మరణించిన దక్షిణాఫ్రికా చిరుత బాక్టీరియా టాక్సిన్‌కు గురయ్యే అవకాశం ఉందని ప్రాథమిక పోస్ట్‌మార్టం అధ్యయన ఫలితాలు సూచించాయని ఒక వన్యప్రాణి శాస్త్రవేత్త తెలిపారు. టాక్సిన్ బోటులిజం అనే అనారోగ్యానికి కారణమవుతుంది, ఇది నరాలను ప్రభావితం చేస్తుంది. పక్షవాతం, మరణానికి కారణమవుతుంది. ఉదయ్ అనే చిరుత చనిపోవడానికి చాలా గంటల ముందు కనిపించింది. అయితే కొంతమంది శాస్త్రవేత్తలు కంచెల వెనుక చాలాకాలం ఉండటం దాని ఆరోగ్యానికి హానికరం కావచ్చని ఊహించారు. పారంభ పోస్ట్‌మార్టం ఫలితాలు గుండె దెబ్బతినడం, ఊపిరితిత్తుల రద్దీ, ఎడెమాను చూపుతాయి. టాక్సిన్ క్లోస్ట్రిడియం బోటులినమ్ బ్యాక్టీరియా ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది, ఇది చనిపోయిన జంతువులను కుళ్ళిపోయేలా చేస్తుంది.

## నవమి హింసపై ఎన్ఐఏ విచారణకు హైకోర్టు ఆదేశం

కోల్‌కతా - రామ నవమి వేడుకల సందర్భంగా హౌరా జిల్లాలోని శిబ్‌పూర్‌లో జరిగిన హింసాకాండపై ఎన్ఐఏ దర్యాప్తునకు కలకత్తా హైకోర్టు గురువారం ఆదేశించింది. ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) విచారించిన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ టిఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ దర్యాప్తును పశ్చిమ బెంగాల్ పోలీసుల నుంచి జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ)కి బదిలీ చేయాలని ఆదేశించింది. పిల్‌లో అధికారి హింసపై ఎన్ఐఏ దర్యాప్తు కోరారు. ఈ సమయంలో బాంబులు పేలినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని రికార్డులు, సీసీటీవీ ఫుటేజీలను రెండు వారాల్లోగా కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రాష్ట్ర పోలీసులను కోర్టు ఆదేశించింది. ఆ తర్వాత పత్రాలను ఎన్ఐఏకు పంపాలని కేంద్రాన్ని ఆదేశించింది.

## గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు ఆనంద్ మోహన్ విడుదల

పాట్నా - రాజకీయ నాయకుడుగా మారిన గ్యాంగ్‌స్టర్ ఆనంద్ మోహన్ సింగ్ గురువారం ఉదయం సహర్సా జైలు నుంచి విడుదలయ్యారు. సింగ్‌తో సహా 27 మంది ఖైదీలను ముందస్తుగా విడుదల చేసేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జైలు నిబంధనలను సవరించిన తర్వాత జైలు శిక్ష ఉపశమన ఉత్తర్వు కింద సింగ్ విడుదలకు అనుమతించారు.1994లో ముజఫర్‌పూర్ గ్యాంగ్‌స్టర్ చోటాన్ శుక్లా అంత్యక్రియల సమయంలో యువ ఐఏఎస్ అధికారి అయిన అప్పటి గోపాల్‌గంజ్ కలెక్టర్ జి కృష్ణయ్య హత్య కేసులో ఆనంద్ జీవిత ఖైదును అనుభవిస్తున్నాడు. ఈ కేసులో దోషిగా తేలి గత 15 ఏళ్లుగా జైలులో ఉన్న ఆనంద్ గురువారం తర్వాత తన ఇంటికి చేరుకుంటారు. అక్టోబరు 2007లో స్థానిక న్యాయస్థానం అతనికి మొదట మరణశిక్ష విధించింది. అయితే తీర్పుపై అప్పీల్ చేసినప్పుడు 2008 డిసెంబర్‌లో పాట్నా హైకోర్టు దానిని జీవిత ఖైదుగా మార్చింది. నితీష్ కుమార్ ప్రభుత్వం ఏప్రిల్ 10న బిహార్ జైలు మాన్యువల్, 2012ను సవరించింది.



"డ్యూటీలో ఉన్న ప్రభుత్వోద్యోగిని హత్య" చేసినందుకు దోషులుగా ఉన్నవారికి వారి జైలు శిక్ష నుంచి ఉపశమనం లభించదనే నిబంధనను తొలగించింది. ఈ చర్య రాజకీయ వివాదానికి దారితీసింది. ప్రతిపక్ష బిజెపి దీన్ని తీవ్రంగా తప్పుపట్టింది. మిత్రపక్షమైన ఆర్‌జెడి మద్దతుతో అధికారంలో కొనసాగడానికి కుమార్ చట్టాన్ని త్యాగం చేశారని బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి ఎంపీ సుశీల్ కుమార్ మోదీ అన్నారు. సింగ్‌ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై దివంగత ఐఏఎస్ అధికారి భార్య నిరాశ వ్యక్తం చేశారు.

## మా 'మన్ కీ బాత్' ఆలకించండి

### మోదీకి అంతర్జాతీయ పతక విజేత వినతి

న్యూఢిల్లీ - 'మీరు మా 'మన్ కీ బాత్'ని ఎందుకు వినడం లే'దని ప్రధాని నరేంద్ర మోడీని 27 మంది రెజర్లు ప్రశ్నించారు. పాలక బీజేపీకి పార్లమెంట్ సభ్యుడు డబ్ల్యుఎఫ్ఐ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపుల ఆరోపణలపై చర్చించడానికి సమయం కోరారు. తీవ్రమైన ఆరోపణలపై విచారణకు పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసిన తర్వాత మూడు నెలల తర్వాత దేశంలోని అగ్రశ్రేణి రెజ్లర్లు రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఆదివారం తమ ఆందోళనను తిరిగి ప్రారంభించారు.

## మారకద్రవ్యాలతో ఉన్న డ్రోన్ కూల్చివేత

అమృత్‌సర్ - పంజాబ్‌లోని అమృత్‌సర్‌లోని ధనో కలాన్ గ్రామ సమీపంలో హెరాయిన్, ఓపియం ప్యాకెట్లతో భారత భూభాగంలోకి చొరబడిన పాకిస్తానీ డ్రోన్‌ను సరిహద్దు భద్రతా దళం (బిఎస్ఎఫ్) కూల్చివేసినట్లు అధికారులు గురువారం తెలిపారు. బిఎస్ఎఫ్ దళాలు ఈ ప్రాంతంలోని ప్రాథమిక శోధనలో పాక్షికంగా విరిగిన స్థితిలో నల్ల రంగు డ్రోన్ ని స్వాధీనం చేసుకుంది. స్వాధీనం చేసుకున్న ఇతర పదార్థాలలో పసుపు అంటుకునే టేప్‌తో చుట్టబడిన పెద్ద ప్యాకెట్‌లో రెండు అనుమానిత హెరాయిన్ ప్యాకెట్లు, రెండు చిన్న నల్లమందు ప్యాకెట్లున్నాయి.

## 45 కోట్లతో కేజ్రీ నివాసం ఆధునీకరణపై విమర్శలు

న్యూఢిల్లీ - ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అధికారిక నివాసం సుందరీకరణకు రూ.45 కోట్లు ఖర్చు చేశారన్న వార్తలపై కేజ్రీవాల్‌పై బీజేపీ, కాంగ్రెస్‌లు విమర్శలు గుప్పించాయి. రాజకీయాల్లోకి వచ్చినప్పుడు నిజాయితీ, నిరాడంబరతను ప్రోత్సహిస్తానని పేర్కొన్న ఆప్ వ్యవస్థాపకుడి సైద్ధాంతిక "పునరుద్ధరణ"కి ఇంత పెద్ద మొత్తం ఒక పాయింటర్ అని బిజెపి పేర్కొనగా, అరవింద్ కేజ్రీవాల్ తన స్థానంలో కొనసాగే హక్కుపై కాంగ్రెస్ పార్టీ ప్రశ్నలను లేవనెత్తింది.



అణు దాడికి దిగితే కిమ్ వంశ పాలనకు అది ముగింపే. అమెరికా దాని మిత్రదేశాలపై ఉత్తర కొరియా అణుదాడికి పాల్పడితే మా నుంచి ప్రతిస్పందన విధ్వంసకరంగా ఉంటుంది. అది ఉత్తర కొరయా పాలనకు ముగింపే అవుతుంది. - జోబైడెన్, అమెరికా అధ్యక్షులు

# మే 12న ఎన్.ఆర్.ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో మినీ మహానాడు

## ఏర్పాట్లపై సన్నాహక సమావేశం



ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదిన ఎన్.ఆర్.ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యంలో మినీ మహానాడు. ఎన్టీఆర్ శతజయంతి వేడుకులను ఖైతాన్‌లో నిర్వహిస్తున్నామని ఎన్.ఆర్.ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ అధ్యక్షులు రావి రాధకృష్ణ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో పలువురు గల్ఫ్ ప్రతినిధిలు పాల్గొని కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్షించామని మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమానికి ఏపీ నుంచి శాసన సభ్యులు, టీడీపీనేత నిమ్మల రామానాయుడు, టీడీపీ నాయకులు వంగవీటి రాధకృష్ణ, వి.ఎస్. అమీర్ బాబు, కొనిరెడ్డి రితేష్ రెడ్డి, మాజీ ఎపీ.ఎన్.ఆర్.టీ సభ్యులు వేమూరి రవి, ఎన్.ఆర్.ఐ టీడీపీ కోర్డినేటర్ బుచ్చిరామ్ ప్రసాద్‌లు పాల్గొంటున్నారని తెలిపారు. ఏపీలో ప్రస్తుతం అరాచక పాలన రాజ్యమేలుతుందని, ప్రశ్నించిన వారిపై ప్రభుత్వం తప్పుడు కేసులతో భయపెడుతూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్రంలో సాగుతున్న రాక్షస పాలనకు చరమగీతం పాడేందుకు పోరాడుతున్న అధినేత చంద్రబాబు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపడితే... నిస్తేజంలో కూరుకుపోయిన ప్రజల్లో చైతన్యం రగిల్చేందుకు యువనేత నారాలోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభ్యం కావడం అభినందనీయమన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు తమవంతు బాధ్యతగా కృషి చేస్తామని, పార్టీకి అన్ని విధాలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని రాథకృష్ణ స్పష్టం చేశారు. మే 12న నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమానికి గల్ఫ్ దేశాలకు చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హజరు కావాలని రాథకృష్ణ పిలుపునిచ్చారు.

## పెరుగుతున్న 'కెన్యా ఆశ్రమ' మృతుల సంఖ్య



'ఉపవాసంతో మరణిస్తే ఏసు కరుణిస్తా'డనే నినాదంతో దాదాపు వందమంది మృతికి కారణమైన క్రైరో ఆశ్రమానికి జనం తండోపతండాలుగా వస్తుండడంతో ఆ ప్రాంతంలో బుధవారం సాయంత్రం నుంచి గురువారం తెల్లవారు జాము వరకు కర్ఫ్యూ విధించారు. కాగా ఆశ్రమ వాటిక ప్రాంతంలోని సమాధు నుంచి ఇప్పటి వరకు (బుధవారం వరకు) 95 మృతదేహాలను అధికారులు వెలికితీశారు. బుధవారం జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు 800 ఎకరాల (320-హెక్టార్లు) గడ్డిబీడును 'అంతరాయం కలిగించిన ప్రాంతం,ఆపరేషన్ జోన్'గా ప్రకటించకుండా నిరోధించారు. పాస్టర్ పాల్ మాకెంజీని ఏసును కలుసుకోవాలంటే ఆమరణ నిరాహారదీక్షకు మించిన మార్గం మరొకటి లేదని ప్రోత్సహించిన నేరంపై అరెస్టు చేశారు. అతను కనీసం మే 2 వరకు పోలీసు కస్టడీలో ఉంటాడు. గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ చర్చికి మాకెంజీ నాయకత్వం వహిస్తాడు.

## భారత్ సారథ్యంలో జి-20 అద్భుత ఫలితాలు:హర్ష్ ష్రింగ్లా

న్యూయార్క్ - భారత్ సారథ్యంలో జి 20 ఫలితాలు అపూర్వమైనవని ప్రముఖ దౌత్యవేత్త హర్ష్ వర్ధన్ ష్రింగ్లా ప్రశంసించారు. ప్రస్తుత ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను అందించే సత్తా భారత్‌కే ఉందని అంతర్జాతీయ సమాజం చూస్తోందని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి జి-20 అత్యంత ముఖ్యమైన అంతర్జాతీయ ఈవెంటని జి20 ప్రెసిడెన్సీ చీఫ్ కోఆర్డినేటర్, మాజీ విదేశాంగ కార్యదర్శి ష్రింగ్లా ఇక్కడ తెలిపారు. తన జీవిత చరిత్ర 'నాట్ యాన్ యాక్సిడెంటల్ రైజ్' ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఇండియన్-అమెరికన్, డయాస్పోరా కమ్యూనిటీలోని ప్రముఖ సభ్యులనుద్దేశించి ప్రసంగించారు.

## ఉక్రెయిన్ సంక్షోభంపై జిన్‌పింగ్‌తో జెలెన్స్కీ ఫోన్ సంభాషణ



ఉక్రెయిన్ యుద్ధం ముగింపు చర్యల్లో భాగంగా రాజకీయ పరిష్కార అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీకి చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ సూచించారు. బుధవారం వారిద్దరి మధ్య ఫోన్ సంభాషణ జరిగింది. దాడి జరిగి ఏడాది పూర్తయిన సందర్భంగా ఫిబ్రవరిలో చైనా ముందుకు వచ్చిన శాంతి ప్రతిపాదనను జిన్‌పింగ్ మరోసారి ప్రస్తావించారు. ఉక్రెయిన్ సంక్షోభం రాజకీయ పరిష్కారంపై అన్ని పక్షాలతో లోతైన సంభాషణను కలిగి ఉండటానికి యురేషియా వ్యవహారాలపై చైనా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్, ఇతర దేశాలకు చైనా పంపుతుందని అని కూడా ఆయన ప్రకటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగిన తరవాత ఉక్రెయిన్, చైనా అధ్యక్షుల మధ్య సంభాషణ జరగడం ఇదే మొదటిసారి.

## సూడాన్ మాజీ నియంత ఆచూకీపై అనిశ్చితి!



న్యూయార్క్ - ఒకపక్క సూడాన్‌లో ఇద్దరు జనరల్స్ మధ్య జరుగుతున్న పోరుతో దేశం అట్టుడికినట్లు ఉండగా, మరోపక్క సూడాన్ మాజీ నియంత ఒమర్ హసన్ అల్-బషీర్ అనుపానాలపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి. 1989 తిరుగుబాటుకు సంబంధించి అతనిపై ఆరోపణలున్నాయి. యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరారోపణలపై అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ కోరుతోంది. నేరం రుజువైతే మరణశిక్ష లేదా జీవిత ఖైదును ఎదుర్కొంటాడు. అతని ఆచూకీపై అనిశ్చితి కొనసాగుతోంది. అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలపై సూడాన్ రాజ్యధాని ఖర్టూమ్‌లోని కోబెర్ జైలులో రెండేళ్లశిక్ష అనుభవిస్తున్నాడు. జైలుకు ఆహారం, నీటి సరఫరా నిలిపి వేయడంతో ఖైదీలను విడుదల చేస్తున్నట్లు సూడాన్ సైన్యం ప్రకటించింది. అలా విడుదలైనవారిలో బషీర్ కూడా ఉన్నాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మూడు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న తర్వాత 2019లో పదవీచ్యుతుడైన అల్-బషీర్, మరో నలుగురు మాజీ అధికారులు సైనిక ఆసుపత్రిలో ఉంచామని బుధవారం సైన్యం చెప్పడంతో గందరగోళం ఏర్పడింది. సైన్యం తన ప్రకటనలో అల్-బషీర్, ఇతర నలుగురు అధికారులు ఇప్పటికీ జ్యుడీషియల్ పోలీసుల రక్షణలో ఆసుపత్రిలో ఉన్నారని పేర్కొంది. కానీ అది అల్-బషీర్‌కు సంబంధించి సాక్ష్యంగా ఎటువంటి ఛాయాచిత్రాన్ని అందించలేదు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వాట్సాప్‌లో పోల్ ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఒక ప్రశ్నకు 12 వరకు ఆప్షన్లు ఇవ్వొచ్చు. ఒకే ఆప్షన్ రెండు సార్లు ఇస్తే మాత్రం తీసుకోదని, ఆండ్రాయిడ్, ఐఓఎస్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని వాట్సాప్ స్పష్టం చేసింది.



# వాట్సాప్ కొత్త ఫీచర్

## ఇక యూజర్లకు స్పెషల్ ఎక్స్‌పీరియన్స్



ఇప్పుడు ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. అందులో ఇన్ స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ సేవలు నిత్యం యూజర్లకు అందుబాటులో ఉంటాయి. మెసేజ్ పంపడం మొదలు గ్రూప్ కాల్ వరకు పలు అడ్వాన్స్‌డ్ ఫీచర్లు అందుబాటులోకి తెచ్చింది వాట్సాప్ అందువల్లే యూజర్ ఫ్రెండ్లీ యాప్‌గా మారింది వాట్సాప్. ఫలితంగా ఎక్కువ మంది స్మార్ట్ ఫోన్ వినియోగదారులు వాట్సాప్ సేవలను ప్రధానంగా వాడుతున్నారు. ఈ నేపథ్యంలో కొన్ని నెలలుగా వాట్సాప్ తన యూజర్లకు కొత్త కొత్త ఫీచర్లు పరిచయం చేస్తున్నది. ఇప్పటికే కొన్ని ఫీచర్లు యూజర్లకు అందుబాటులోకి రాగా, తాజాగా మరో ఫీచర్ తెచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నది వాట్సాప్ యాజమాన్యం. యూజర్లు తమ రియాక్షన్ తెలపడానికి ఎమోజీలు ఉపయోగిస్తారు. మనం మాటల్లో చెప్పలేని భావాలు ఈ ఏమోజీల్లో తెలియ చేయొచ్చు. ఇప్పటి దాక వాట్సాప్ యాప్‌లో ఆండ్రాయిడ్, ఐఓఎస్ ఓఎస్‌లు ఇస్తున్న ఏమోజీలు మాత్రమే యూజర్లు వాడుతున్నారు. ఇక నుంచి వాట్సాప్ తన యూజర్లకు సొంతంగా ఎమోజీలు అందుబాటులోకి తేనున్నది. టెలిగ్రామ్ యాప్‌లో మాదిరిగా యానిమేటెడ్ ఎమోజీలను యూజర్లకు అందుబాటులోకి తేవడానికి ప్రయత్నిస్తున్నది వాట్సాప్. ఈ యానిమేటెడ్ ఎమోజీలను 'లొట్టి లైబ్రరీ' సాయంతో తయారు చేస్తున్నారని వినికిడి. తాజాగా తీసుకొస్తున్న ఎమోజీలతో యూజర్లు సరికొత్త మెసేజింగ్ ఎక్స్ పీరియన్స్ పొందుతారని వాట్సాప్ అంచనా వేస్తున్నది. ఈ వాట్సాప్ యానిమేటెడ్ ఎమోజీ.. బేటాడెస్క్ టాప్ వర్షన్ డెవలప్ మెంట్ దశలో ఉంది.

న్యూ అప్‌డేట్



### ఇంటెలిజెన్స్‌తో తీవ్రముప్పు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో ముప్పు తప్పదని గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ముప్పు నుంచి తప్పుకోవాలంటే కృత్రిమ మేధ టెక్నాలజీపై నియంత్రణ ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. కనుక కృత్రిమ మేధను అందరికీ ప్రయోజనకరమైన మార్గంలో వినియోగించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వాలు తక్షణం దృష్టి సారించాలని ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. సరిగ్గా ఉపయోగించుకోకుంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో హానికర పరిణామాలను ఎదుర్కోక తప్పదని హెచ్చరికలు జారీ చేశారు. టెక్నాలజీలో చాలా వేగంగా మార్పులు వస్తున్నాయని సుందర్ పిచాయ్ అన్నారు. అత్యంత వేగంగా కొత్త టెక్నాలజీని సమాజానికి అందుబాటులోకి తేవడానికి టెక్నాలజీ కంపెనీలు పోటీ పడుతున్నాయని చెప్పారు. ఈ టెక్నాలజీ టూల్స్‌ను యూజర్లు తమకు అనువుగా మార్చుకునే సమయం కూడా దొరకడం లేదని అన్నారు.

సమాచారం

## 200 రోజుల్లోనే 600 జిల్లాల్లో 5జీ!

భారతదేశం కేవలం 200 రోజుల్లోనే 600 జిల్లాల్లో 5జీ నెట్‌వర్క్ సేవలు అందించి ప్రపంచాన్ని ఆశ్చర్య పరిచిందని కేంద్ర సహాయ మంత్రులు దేవుసిన్హా చౌహాన్, ఏ నారాయణస్వామి పేర్కొన్నారు. జీ20 'డిజిటల్ ఎకానమీ వర్కింగ్ గ్రూప్' (డీఈడబ్ల్యూజీ) రెండో సమావేశం సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా, సమ్మిళిత సంక్షేమం, సమ్మిళిత వృద్ధి స్ఫూర్తితో భారత ప్రభుత్వం ప్రజావిధానాలు అమలు చేస్తున్నదని చెప్పారు. 200 రోజుల్లోనే 600 జిల్లాలను 5జీ నెట్‌వర్క్‌తో కవర్ చేశామని, ఇది ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన విస్తరణల్లో ఒకటని స్పష్టంచేశారు. ప్రపంచంలోనే అతి తక్కువ ధరతో, ప్రపంచంలోనే అతిపెద్ద టెలికాం నెట్‌వర్‌తో, తకువ వ్యవధిలో స్వదేశీ 4జీ, 5జీ టెక్నాలజీలను అభివృద్ధి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచినట్టు చెప్పారు. మొదటి రోజు సమావేశాల్లో భాగంగా మొత్తం మూడు సదస్సులు నిర్వహించారు. హైస్పీడ్ మొబైల్ బ్రాడ్ బ్యాండ్, దాని ప్రభావాలు, డిజిటల్ ఇన్‌క్లూజన్-కనెక్టింగ్ ది అన్ కనెక్ట్, సస్టెయినబుల్ గ్రీన్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్- చాలెంజెస్ అండ్ ఆపర్చునిటీస్ పేరుతో జరిగిన ఈ సదస్సుల్లో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జీ20 ప్రతినిధి బృందాల సభ్యులు హైదరాబాద్ ఐఐటీని సందర్శించారు.

## ఈ-పరుగు ఆగదు



ఇటీవల కాలంలో కొత్తకొత్త ఈ-స్కూటర్లు రోడ్డెక్కుతున్నా పూర్తిస్థాయిలో పరుగులు తీయలేకపోతున్నాయి. అందుకే తయారీదారులు ఎప్పటికప్పుడూ నయా ఫీచర్స్ జతచేస్తూ ఎలక్ట్రిక్ వాహనాలపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రస్థానంలో 'బో మొబిలిటీ' సంస్థ ముందడుగు వేసింది. తక్కువ దూరాలు ప్రయాణించడానికి మన్నికైన ఎలక్ట్రిక్ స్కూటర్‌ను లాంచ్ చేసింది. సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో సూపర్‌హీరోలు దూసుకుపోయే వాహనాల తరహాలో దీనిని కొత్తగా డిజైన్ చేశారు. చూడటానికి నాజూగ్గా ఉన్న ఈ-స్కూటర్‌ను ఫార్ములా 1 రేస్‌కార్ల ఇంజినీరింగ్ విధానంలో తయారుచేశారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే 50 కిలోమీటర్ల వరకూ చిట్టి స్కూటర్ పరుగు ఆగదు. చిన్నచిన్న అవసరాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. సేఫ్‌స్టీర్ టెక్నాలజీని ఉపయోగించడంతో.. రోదకులు కంఫర్ట్‌గా రైడ్ చేయొచ్చు. ట్రాఫిక్ జామ్ అయినప్పుడు కార్ల మధ్యలోంచి రెప్పపాటులో దూసుకుపోవచ్చు. ఈ జూన్‌లో అమెరికాలో అందుబాటులోకి రానున్న 'బో ఎమ్' ఈ-స్కూటర్.. 2023 చివరికిమనదేశంలోనూ పరుగులు తీయవచ్చు. దీని ధర రూ.1.99.500.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



గేయ రచయిత చంద్రబోస్‌కు మరో అరుదైన గౌరవం దక్కింది. విక్టోరియా పార్లమెంట్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించింది. ఈ మేరకు చంద్రబోస్‌ను తమ పార్లమెంట్‌కు ఆహ్వానించిన విక్టోరియా ఎంపీలు.. గౌరవ పురస్కారంతో అభినందించారు.



3

ఆదిపురుష్ ట్రైలర్‌ను మే 3న లేదా మే 17న రిలీజ్ చేస్తున్నట్లు సమాచారం. ఇందులో నిజమెంతుందో తెలియదు కానీ ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్నారు.



## నిజ జీవితంలో నేను సోషల్ మీడియాకు దూరంగా ఉంటా..

'ఖిలాడి' చిత్రంతో నాయికగా అరంగేట్రం చేసిన తెలుగమ్మాయి డింపుల్ హయతి. ఆమె గోపీచంద్ సరసన నటిస్తున్న సినిమా 'రామబాణం'. ఈ సినిమాలో నటించిన అనుభవాలతో పాటు తన కెరీర్ విశేషాలను ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. "నేను తెలుగమ్మాయినే. నాన్నది తమిళనాడు. అమ్మది విజయవాడ. నేను హైదరాబాద్‌లో పెరిగాను. కూచిపూడి డ్యాన్సర్‌గా ప్రదర్శనలు ఇచ్చాను. వేలాదిమంది డ్యాన్సర్లతో సిలికానాంధ్ర ఏర్పాటు చేసిన భారీ ప్రదర్శనలో భాగమైనందుకు నాకు గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ దక్కింది. రామబాణం సినిమాలో భైరవి అనే సిటీ అమ్మాయి పాత్రలో కనిపిస్తా. సోషల్ మీడియా వ్లాగర్‌గా రీల్స్, వీడియోస్ చేస్తుంటాను. నిజ జీవితంలో నేను సోషల్ మీడియాకు దూరంగా ఉంటా. కానీ ఈ సినిమాలో మాత్రం అదే క్యారెక్టర్ చేయాల్సివచ్చింది. భైరవి క్యారెక్టర్ చాలా వినోదాత్మకంగా సాగుతుంది. ప్రధాన కథకు నా పాత్రతో సంబంధం ఉండకున్నా, హీరోతో ఎక్కువ సీన్స్ ఉంటాయి." అని చెప్పింది.



## ఎన్టీఆర్‌తో సినిమా చేయాలని ఉందన్న హాలీవుడ్ దర్శకుడు

'గార్డియన్స్ ఆఫ్ ది గేలాక్సీ' సిరీస్‌తో ప్రతిభ గల దర్శకుడిగా హాలీవుడ్‌లో పేరు తెచ్చుకున్నారు జేమ్స్‌గన్. తాజాగా ఈ దర్శకుడు ఎన్టీఆర్‌తో సినిమా చేయాలని ఉందనే అభిప్రాయాన్ని వెల్లడించారు. 'ఆర్ఆర్ఆర్' సినిమాలో కొమురం భీమ్ పాత్రలో ఎన్టీఆర్ నటన తనను ఆకట్టుకుందన్న జేమ్స్ ఆయనతో ఓ సినిమాకు ప్లాన్ చేస్తానని తెలిపారు. జేమ్స్ మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ సినిమా చూశాను. ఎన్టీఆర్ నటన ఆకట్టుకుంది. పులితో ఫైట్ సీక్వెన్సులో ఆయన హావభావాలు బాగున్నాయి. ఎన్టీఆర్ కీలక పాత్రలో ఓ సినిమా రూపొందించాలని ఉంది' అన్నారు. ఎన్టీఆర్ కూడా మంచి అవకాశం వస్తే హాలీవుడ్‌లో నటిస్తానని చెప్పారు. 'ఆర్ఆర్ఆర్' సినిమా అమెరికా, బ్రిటన్‌తో పాటు పలు యూరప్ దేశాల్లో విడుదలైంది. అప్పటి నుంచి విదేశీ సినీ ప్రముఖులను ఆకట్టుకుంటున్నది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ప్రిక్వార్టర్స్‌లో సింధు, శ్రీకాంత్

ఆసియా బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు పివి సింధు, కిడాంబి శ్రీకాంత్ ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. మహిళల డబుల్స్ జోడి గాయత్రి-త్రిసా జాలికూడా ముందంజ వేశారు. కాగా లక్ష్య సేన్ తొలి రౌండ్‌లోనే ఇంటిదారిపట్టాడు. ఇటీవల స్పెయిన్ మాస్టర్స్‌లో రన్నరప్‌గా నిలిచిన సింధు 21-15, 22-20తో ది సుపై 46 నిమిషాలలో గెలిచింది. ప్రిక్వార్టర్స్‌లో సింధు చైనాకు చెందిన హాన్ యును ఢీకొంటుంది. శ్రీకాంత్ తన తొలి రౌండ్ మ్యాచ్‌లో21-13, 21-8తో 25 నిమిషాలలో అద్నాన్ ఇబ్రహీంపై గెలుపొందాడు. ప్రిక్వార్టర్స్‌లో ప్రపంచ ఐదో ర్యాంకర్ కొదాయ్ నరఓకాతో తలపడతాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

పంజాబ్ X లఖ్‌నవూ
మొహాలీ- రా.7.30

# ఆ తప్పిదాలే ఆర్సీబీ కొంపముంచాయి!



కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కి మరో ఓటమి ఎదురైంది. ఈ సీజన్‌లో కేకేఆర్ చేతిలో ఆర్‌సీబీ ఓడిపోవడం రెండోసారి. ఈ మ్యాచ్‌లో ఆర్‌సీబీ చేసిన తప్పిదాలే కొంపముంచాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్‌సీబీ తాత్కలిక కెప్టెన్ కోహ్లి ఫీల్డింగ్ ఎంచుకోవడం ఆ జట్టు ఓటమికి ప్రధాన కారణమైంది. ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్ పూర్తిగా కోహ్లి, డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌పైనే ఆధారపడి ఉండగా చేజింగ్ తీసుకోవడం ఘోర తప్పిదం. కేకేఆర్ ఇన్నింగ్స్ సందర్భంగా ఆర్‌సీబీ ఫీల్డర్లు చేసిన తప్పిదం జట్టు ఓటమిని శాసించింది. 4, 19 పరుగుల వ్యక్తిగత స్కోర్ల వద్ద కేకేఆర్ కెప్టెన్ నితీశ్ రాణా ఇచ్చిన సునాయస క్యాచ్‌లను సిరాజ్, హర్షల్ పటేల్ నేలపాలు చేశారు. చివర్లో వచ్చిన రింకూ సింగ్, డేవిడ్ వైస్ కూడా భారీ షాట్లు ఆడి జట్టు స్కోర్‌కు అదనంగా 20-25 పరుగులు అందించారు. ఆర్‌సీబీ ఈ పరుగుల తేడాతోనే ఓటమిపాలైంది. మ్యాచ్ అనంతరం కోహ్లి కూడా ఇదే విషయాన్ని చెప్పాడు. భారీ లక్ష్యఛేదనలో ఏ జట్టుకైనా శుభారంభం ముఖ్యం. కానీ ఆర్‌సీబీ కీలక బ్యాటర్లు అయిన ఫాఫ్ డుప్లెసిస్, గ్లేన్ మ్యాక్స్‌వెల్ ఇద్దరూ పవర్ ప్లేలోనే ఔటవ్వడం ఆ జట్టు ఓటమికి కారణమైంది. భారీ షాట్లు ఆడాలనే ఆతృతలో బ్యాటర్లు వరుసగా పెవిలియన్ చేరారు. విరాట్ కోహ్లి ఔటవ్వడం మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది.